
# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 07, డిసెంబర్ 2024 16 పేజీలు




2లో...

## సంక్షేమం, అభివృద్ధిలో దేశానికే రోల్‌మోడల్ తెలంగాణ

పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తాం..ప్రగతిని చేసి చూపిస్తాం

మద్దతు ధరతో పాటు బోనస్ అందిస్తాం

-పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

# అభివృద్ధే ధ్యేయం సంక్షేమమే లక్ష్యం



2 లో..

## హుజూర్‌నగర్‌కు మంత్రుల వరాల జల్లు

- ఇచ్చిన హామీలు అమలుచేసితీరుతాం
- అన్ని రహదారులు డబుల్‌రోడ్లే
- 5కోట్లతో ఆధునిక బస్టాండ్ నిర్మాణం
- 8కోట్లతో ఆర్‌అండ్‌బి గెస్టుహౌజ్ నిర్మాణం
- మంత్రులు తుమ్మల,పొన్నం ప్రభాకర్‌లతో కలిసి పర్యటించిన ఉత్తమ్
- బస్టాండ్ ఆవరణలో టీ తాగిన మంత్రులు

హుజుర్‌నగర్ (గరిడేపల్లి),డిసెంబర్ 6 ప్రభాతవార్త

అభివృద్ధే ధ్యేయంగా...సంక్షేమమే లక్ష్యంగా...రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ పాలన సాగిస్తున్నట్లు రాష్ట్ర భారీనీటిపారుదల శాఖ,సివిల్‌సప్లయ్ శాఖా మాత్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రమైన హుజుర్‌నగర్‌లో శుక్రవారం ఆయన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లతో కలిసి పర్యటించారు.

ముగ్గురు మంత్రులు హుజుర్‌నగర్‌లోని పాతబస్టాండన, కొత్త బస్టాండ్‌లను పరిశీలించారు. అనంతరం స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో 8 కోట్లతో ఆర్‌అండ్‌బి అతిథిగృహం నిర్మాణం పనులకు, 2 కోట్లతో గోవిందపురం వంతెన నిర్మాణ పనులతో పాటు వివిధ అభివృద్ధి పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతు హుజుర్‌నగర్‌కు ఇచ్చిన హామీలన్నీ అమలుచేస్తానని తెలిపారు. పట్టణంలోని మెయిన్‌రోడ్డు, సిటీస్కాన్, డిగ్రి కళాశాల నిర్మిస్తామని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని ప్రధాన రహదారులను డబుల్‌రోడ్లగా మారుస్తామని తెలిపారు. రైతులకు సాగునీరుతో పాటు విద్య,వైద్యం, రహదారుల



16లో...

## ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రత

### ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

నల్గొండ టౌన్ నవంబర్ 6 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా నార్కట్పల్లి మండలం బ్రమ్మణవెళ్ళంలా ప్రాజెక్ట్, మెడికల్ కళాశాల ప్రారంభ కార్యక్రమం, హెలి ప్యాడ్, సభా ప్రాంగణం,దామరచర్ల థర్మల్ విద్యుత్ పరిశీలించి ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ తెలిపారు. సి.యం పర్యటనలో భాగంగా బందోబస్తుగా ఐ.జి,డి.ఐ.జి, ఐదుగురు ఎస్పీలు,10 మంది అడిషనల్ ఎస్పీలు,25 మంది డీఎస్పీలు,75 మంది సిఐలు 170 మంది యస్.ఐలు సిబ్బంది 2500 మందితో పటిష్ట బందోబస్తు, భద్రతా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# పతనమైన.. పత్తి ధర

- ఇళ్లలోనే పత్తి నిల్వలు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 7 లక్షల 35 వేల ఎకరాల్లో సాగు
- తేమ ఉందని తగ్గించిన ధర
- నష్టపోతున్న పత్తి రైతులు

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)

ఆరుగాలం కష్టించి పనిచేశారు. ఎండనక వాననక అదే పనిగా పత్తి దిగుబడి సాధించేందుకు రైతులు పడ్డ శ్రమ ఎనలేనిది. ఈ ఏడాది పెట్టుబడి పెరిగినప్పటికీ మద్దతు ధర లభిస్తుందని ఆశించిన పత్తి రైతులకు నిరాశే ఎదురైంది. పత్తి తేమగా ఉందని ధర తగ్గించడంతో పెట్టిన పెట్టుబడి పూడకపోగా రైతులు అప్పుల పాలై నష్టపోయారు. తీరా పంట చేతికి వచ్చే సమయానికి ధర తగ్గడంతో పత్తి రైతులకు పాలు పోను పరిస్థితి నెలకొంది. ప్రతి సంవత్సరం పంట చేతికొచ్చేసరికి ఏదో ఒక ప్రతిబంధకము ఏర్పడడంతో రైతుల బాధలు చెప్పలేని పరిస్థితి. పత్తి ధర పతనంతో రైతులు బోరున విలపిస్తున్నారు. సాగు సమయంలో పరిస్థితులు అనుకూలించటంతో ఆనందపడ్డ రైతులు పంట చేతికి వచ్చిన తర్వాత బాధపడాల్సి వస్తుంది.



2 లో..



16లో...

## గ్రూప్ 2 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాటు చేయాలి : కలెక్టర్ హనుమంతరావు

## ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి



వివరాలు లోపలి పేజీల్లో...

# పతనమైన పత్తి ధర

(మొదటి పేజీ తరువాయి..)

తేమతోపాటు పలు కారణాలు చూపుతూ రైతులను నష్టపరుస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రతి సంవత్సరం పత్తి సాగు చేస్తున్నారు. ప్రతి ఏటా సాగు ఎకరాలు పెరుగుతున్నాయి. కానీ అమ్మే సమయం వచ్చేసరికి ఎన్నో అవాంతరాలు రైతులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈసారి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 7 లక్షల 35వేల 314 ఎకరాల లో సాగు చేశారు. నిరంతరము కష్టపడి పత్తి సాగు చేసి దిగుబడి రాగానే అమ్ముకునేందుకు ప్రయత్నించగా మద్దతు ధర లభించకపోవడంతో తెల్ల బంగారాన్ని ఇళ్లలోనే నిల్వ ఉంచారు. ధర వచ్చినప్పుడు అమ్మేందుకు రైతులు ప్రయత్నిస్తున్నారు. కనీసం పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేకపోవడంతో రైతులు పత్తిని ఇళ్లలో నిల్వ ఉంచే పరిస్థితి నెలకొంది. సూర్యాపేట జిల్లాలో 88,314 ఎకరాల్లో, నల్లగొండ జిల్లాలో 5,42,000 ఎకరాల్లో, యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,05,000 ఎకరాల్లో రైతులు పత్తి సాగు చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వము ఏర్పాటు చేసింది. అయినప్పటికీ పలు కారణాలతో మద్దతు ధర ఇవ్వకపోవడంతో రైతులు ఇంటి ముఖం పడుతున్నారు. ఇప్పటివరకు ఉమ్మడి నల్గొండ జిల్లాలో పత్తి కొనుగోలు కేంద్రాల్లో కేవలము 35 నుంచి 40 శాతం మేరకు మాత్రమే పత్తిని విక్రయించినట్లు తెలుస్తుంది. మధ్య దళారీలు కూడా తక్కువ ధరకు కొనుగోలు చేస్తుండడంతో రైతులు మాత్రం అమ్మేందుకు ముందుకు రావడం లేదు. అవసరమైతే ఇళ్లలోనే నిల్వ ఉంచేందుకు సిద్ధపడ్డారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో అధికారులు పెడుతున్న కొర్రీలు రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నాయి. మద్దతు ధర క్వింటాలుకు 7,300 రూపాయలని ప్రకటించగా తేమ ఉందంటూ 6000 రూపాయలకు మాత్రమే కొనుగోలు చేస్తుండడంతో రైతులు వెనకడుగు వేస్తున్నారు. రైతులకు మద్దతు ధర దక్కేలా ప్రయత్నిస్తున్నామని అధికారులు అంటున్నప్పటికీ ఆచరణలో మాత్రం కార్యరూపం దాల్చడం లేదు. గతంలో క్వింటాల్ పత్తికి 9 వేలు ధర పలికింది. ప్రస్తుతం ప్రకటించిన మద్దతు ధర రాకపోగా తేమ తక్కువగా ఉందని మరింత తగ్గించి కొనుగోలు చేసేందుకు ప్రయత్నించడంతో రైతులు అమ్మేందుకు ముందుకు రావడం లేదు. పెట్టుబడులు పెరిగి ధరలు తగ్గడం రైతులపై తీరని భారం పడింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆయకట్టు, ఆయకట్టు లేని గ్రామాల్లో సైతం పత్తి సాగు చేశారు. వ్యవసాయ బావులు, బోర్ల కింద కూడా పత్తి సాగు చేశారు. ఈసారి అధిక వర్షాలు కురిసినప్పటికీ రైతులు పత్తి దిగుబడి విషయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకున్నారు. అయినప్పటికీ ప్రతి బంధకాలు ఏర్పడడంతో నష్టపోక తప్పడం లేదు. ఈ వానాకాలం వరి సాగుచేసిన రైతుల పరిస్థితి కూడా అదే విధంగా తయారయింది. 17 తేమ ఉండాలని సూచించడంతో మధ్య దళారీలకు వరి ధాన్యాన్ని అమ్ముకొక తప్పలేదు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతుల రాకపోవడంతో వరి రైతులు కూడా నష్టపోయారు. ఈ వాన కాలంలో వరి, పత్తి సాగు చేసిన రైతులు భారీగా నష్టపోవడంతో ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించారు.

# సంక్షేమం, అభివృద్ధిలో దేశానికే రోల్‌మోడల్ తెలంగాణ

**మిర్యాలగూడ, డిసెంబర్ 6 ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తూ దేశానికి రోల్‌మోడల్‌గా తెలంగాణను తీర్చిదిద్ది ప్రత్యేక కార్యాచరణతో పనిచేస్తున్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం బాదలాపురం గ్రామ సమీపంలో సూర్యతేజ రైస్ ఇండస్ట్రీస్‌లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూ.4కోట్ల వ్యయంతో నిర్మించిన సైలోను సహచర మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌ఆర్) అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో చేపట్టిన పలు సంక్షేమ పథకాలను ప్రజాపాలన విజయోత్సవ సంబరాల్లో తెలియజేస్తామన్నారు. బ్యాంకు రుణాలతో ప్రభుత్వం కోట్లాది రూపాయల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు చేసి ధాన్యానికి మిల్లర్లు ఎలాంటి గ్యారెంటి లేకుండా ఇస్తున్నామని, కానీ ఈ ఏడాది ప్రభుత్వం ఇచ్చే దాన్యానికి మిల్లుల ద్వారా గ్యారెంటిని తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎపి, పంజాబ్, హర్యానా రాష్ట్రాల కంటే అత్యధికంగా 47లక్షల మంది రైతులు 66.07లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేసి 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించి దేశంలోనే తెలంగాణ ముందుందన్నారు. పౌరసరఫరా శాఖలో వృదా ఖర్చులు నియంత్రించి రూ.58వేల కోట్ల నుండి 11 నెలల్లో 11వేల కోట్ల అప్పు తగ్గించామన్నారు. ప్రభుత్వ ఖజానాకు భారం పడకుండా గ్యారెంటి అమలు చేస్తున్నామని, మిల్లర్లు అర్థం చేసుకొని ప్రభుత్వానికి సహకరించాలన్నారు. ధాన్యానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరతో పాటు సన్నాలకు ప్రతి క్వింటాకు రూ.500 బోనస్ అందిస్తూ ఇప్పటి వరకు 35 నుండి 45కోట్లు చెల్లించామన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్‌ఎల్‌బిసి టన్నెల్, డిండి ప్రాజెక్ట్, మిర్యాలగూడ నియోజకవర్గంలో ఐదు ఎత్తిపోతల పథకాలు, నల్లగొండలోని బ్రాహ్మణ వెల్లెంల, నక్కలగండి, పిల్లాయిపల్లి, దర్మారెడ్డి కాల్వ ప్రాజెక్టులు సకాలంలో పూర్తిస్తామన్నారు. మూసి వారికి నల్లగొండ ప్రజలు అండగా ఉన్నారన్నారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ చేపట్టి అదర్శంగా నిలిచామన్నారు. వ్యవసాయాధికారుల సూచనల మేరకు తెలంగాణ సోనా, బిపిటి, హెచ్‌ఎంటి రకాలు సాగు చేసుకుంటే రైతులకు మంచిదన్నారు. అనంతరం వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ 1.50కోట్ల టన్నుల ధాన్యం పండించి దేశంలోనే అగ్రభాగంలో నిలిచామన్నారు. తెలంగాణ దేశానికి అన్నం పెట్టే స్థాయిలో ఉందన్నారు. రైస్‌మిల్లర్లకు ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అనంతరం రాష్ట్ర రోడ్డు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన వచ్చాకనే రైతుల కష్టాలు తీరాయన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యతేజ రైస్ ఇండస్ట్రీస్ ఎండి జయిని మురళి, జయిని ప్రకాష్, పైడిమర్రి రంగనాథ్, పైడిమర్రి సురేష్, మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంప నాగేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రేపాలమధుసూదన్, మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, కార్యదర్శి బోగవెల్లి వెంకటరమణ చౌదరి(బాబి), మిల్లర్స్ ఉపాధ్యక్షులు సంతోష్‌రెడ్డి, డాక్టర్ బండారు కుశలయ్య, గుడిపాటి నవీన్, పైడిమర్రి నర్సింహ్మారావు, గుడిపాటి శ్రీనివాస్, డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, ఎడిఎ దేవ్‌సింగ్, మండల వ్యవసాయాధికారి దీరావత్ సైదానాయక్, తహశీల్దార్ హరిబాబు, రాష్ట్ర నాయకులు దీరావత్ స్కైలాబ్‌నాయక్, పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, అర్‌ఐలు ఠాగూర్ రామకృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్దే ధ్యేయం....సంక్షేమమే లక్ష్యం - మంత్రి ఉత్తమ్

(మొదటి పేజీ తరువాయి..)

నిర్మాణాలతోనే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. పట్టణంలో ముస్లింలకు షాదీఖానా నిర్మాణంతో పాటు రామస్వామి గట్టు వద్ద 2వేల ఇందిరమ్మ ఇండ్లు పేద ప్రజలకు అందిస్తామని తెలిపారు. రవణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతు ఉత్తమ్ అభ్యర్థన మేరకు హుజుర్‌నగర్‌లో నాలుగు ఎకరాల స్థలంలో 5 కోట్లతో ఆధునిక హంగులతో నూతన బస్టాండ్ నిర్మిస్తామని హామి ఇచ్చారు. దీంతో పాటు ప్రయాణికులకోసం పాత బస్టాండ్‌లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. నష్టాల్లో ఆర్టీసీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులోకి వచ్చిన అనంతరం అభివృద్ధి పదంలో ముందుకెళ్తుందని తెలిపారు. రోజుకు 60లక్షల మంది ఆర్టీసీలో ప్రయాణిస్తుంటే వారిలో 36లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నట్లు తెలిపారు. ఏడాది పాలనలో మహాలక్ష్మి పథకం ప్రారంభించిన నాటి నుంచి నేటివరకు కోటి 16లక్షల మంది మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించారని, దీనికోసం ప్రభుత్వం 4వేల కోట్ల రూపాయలు విడుదల చేసిందని తెలిపారు. భవిష్యత్తులో 116 కోట్ల మంది మహిళలు ప్రయాణించినప్పటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పది సంవత్సరాలుగా ఒక్క కొత్త బస్సు లేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం కొత్త బస్సులు, కొత్త బస్టాండ్‌ల నిర్మాణంతో పాటు ఆర్టీసీని లాభాల బాటలో ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. హుజుర్‌నగర్‌కు రోజు 170 బస్సులు వస్తున్నాయని, మరిన్ని బస్సులు నడిపేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దేశంలోనే హుజుర్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా గుర్తింపు ఉందన్నారు. మొదట పాత బస్టాండ్, కొత్త బస్టాండ్ పరిసరాలను వారు పరిశీలించారు. పాత బస్టాండ్ ఆవరణలో ముగ్గురు మంత్రులు అజయ్ టీస్టాల్‌లో టీ త్రాగుతు ముచ్చటించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ గెల్లి అర్చన రవికుమార్, వైస్ ఛైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, డిసిసి సభ్యులు దొంగరి వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జునరావు, మాజి మున్సిపల్ ఛైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, హుజుర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, ఆర్‌అండ్‌బి ఈఈ సీతరామయ్య, డిఇలు రమేష్, పవన్‌కుమార్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

# మాలాధరులకు అన్నప్రసాద వితరణ

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో ప్రతి రోజు మండలంలోని ఆయ్యప్ప ఆంజనేయస్వామి మాలాధరులకు గురుస్వాములు మట్టిపల్లి యాదగిరి, అనంతుల నాగరాజు, గడుసు శశిధర్ రెడ్డి మరియు నిర్వాహకుల ఆధ్వర్యంలో ప్రతి రోజు అన్నప్రసాదం భిక్ష ఏర్పాటును దాతల సహకారంతో నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నార్కట్‌పల్లి బైపాస్ వద్ద ఏర్పాటు చేసిన మద్రాస్ ఫిల్టర్ కేఫ్ నిర్వాహకులు నూకల విజయ్ కుమార్ సింధూజ దంపతుల దాతృత్వంతో భిక్ష ఏర్పాటు చేశారు. స్వాములకు కడుపునిండా ఆహారాన్ని ఏర్పాటు చేయడం తమకు ఎంతో సంతృప్తిగా ఉందని దాతలు అన్నారు. అన్నదాన సుఖీభవ అని స్వాములు వారికి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా ఆయన అభివృద్ధి కమిటి సభ్యులు, కార్యక్రమ నిర్వాహకులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించి ఆశీస్సులు అందించారు. దాతలు ఇదే విధంగా తమ తోడ్పాటును అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గురుస్వాములు కోరారు. కార్యక్రమంలో మాలాధరులు, నిర్వాహకులు ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు దోసపాటి ప్రసాద్, దోసపాటి విష్ణుమూర్తి, ఐతరాజు రమేష్, దుబ్బాక శ్రీధర్, జెరిపోతుల భరత్, ఎర్ర వెంకన్న, పుల్లెంల వెంకట్, పసునూరి రవీందర్, పసునూరి వెంకటేశ్, సంతోష్ స్వామి, ఇడుకుళ్ళ సంపత్, అయ్యప్ప , ఆంజనేయ స్వామి మాలాధరులు, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త**



గ్రామంలోని మాదిగల కులదైవం శ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఆలయ అభివృద్ధి కమిటి నూతన చైర్మన్ గాదె నరసింహ అన్నారు. శుక్రవారం ఆలయ నూతన కమిటిని కుల పెద్ద కొమ్ము శంకర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్ గాదె నరసింహ, కోశాధికారి కోక రామలింగయ్య, వంటెపాక కృష్ణయ్య, మేడి శంకర్, తీగల యుగేందర్‌లను కమిటి సభ్యులుగా ఎన్నుకున్నారు. నూతన కమిటి సభ్యులను కుల పెద్ద శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# రాజ్యాంగ నిర్మాతకు ఘననివాళులు



**నార్కట్‌పల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత డా॥బి. ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండలంలోని గోపలాయిపల్లి గ్రామం లో అంబేద్కర్ వర్ధంతి ని పురస్క రించుకుని గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అంబేద్కర్ యువజన సంఘం నేతలు. కార్యక్రమంలో మాజి సర్పంచ్ గోసుల భద్రాచలం, మాల వమానాడు జిల్లా అధ్యక్షుడు అల్లె పరమేశ్, సంఘ సభ్యు లు గోసుల సుదర్శన్, గోసుల చిన్న భద్రాచలం, అల్లె సారయ్య, కేతారపు గోవర్ధన్, నడింపల్లి రమేష్, మచ్చ గట్టు, అల్లె లింగయ్య, గోసుల ప్రశాంత్, గోసుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

రాజ్యాంగ నిర్మాత అణగారిన వర్గాల ఆశా జ్యోతి డా॥బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జోహార్లు పలికారు. కార్యక్రమంలో మాజి ఎంపిటిసి చిరుమర్తి యాదయ్య, బోడ ఎల్లయ్య, చింత సైదులు, చింత లక్ష్మణ్, అల్లె పరమేష్, మాదాసు నరసింహ, దూదిమెట్ల వెంకన్న, లింగాల యాదయ్య, చెన్నబోయిన నగేష్, చింత రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభకు భారీగా తరలి రావాలి

కోమటిరెడ్డి కి మండల ప్రజలు కృతజ్ఞతలు తీర్చుకోవాలి ఉషయ్య

**నార్కట్పల్లి డిసెంబర్ 6, ప్రభాతవార్త**



ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా బ్రాహ్మణ వెల్లెండిలా ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి మరియునల్లగొండలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు నార్కట్పల్లి మండలం నుండి రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య తెలిపారు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుకు శంకుస్థాపన పనులు చేసి నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కల ప్రాజెక్టు అని అన్నారు. ముఖ్యమంత్రి బహిరంగ సభకు రైతులు, ప్రజల అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలంటూ నిరాహార దీక్ష

**చిట్యాల, డిసెంబర్ 6, ప్రభాతవార్త**



కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని, లేనిపక్షంలో పే స్కేల్ అమలు చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో హనుమకొండ లో జరిగిన దీక్షా శిబిరానికి వచ్చి స్పష్టమైన హామీ ఇచ్చారని అది నెరవేరని కారణంగా సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల రాష్ట్ర జేఏసీ కమిటీ పిలుపుమేరకు చిట్యాలలో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా చిట్యాల మండల సమగ్ర శిక్ష ఉద్యోగుల సి సి ఓ వరలక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న హామీలు నెర వేర్చాలని దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ దీక్ష కార్యక్రమంలో సరిత, ప్రవల్లిక, జయకాంత్, తిరుమలమ్మ, శ్రీలత, యాదమ్మ తదితరులున్నారు.

## లైంగిక వేధింపుల చట్టాలపై అవగాహన కార్యక్రమం

**చిట్యాల, డిసెంబర్ 6, ప్రభాతవార్త**





లైంగిక వేధింపుల చట్టాలపై స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో కిషోర్ బాలికలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ప్రజా పాలనలో భాగంగా బేటి పడావో బేటి బచావో కార్యక్రమం కింద ఐసిడిఎస్ మునుగోడు ప్రాజెక్టు సిడిపిఒ వెంకటమ్మ మాట్లాడుతూ బాల్యవివాహాలు, బాలికలపై జరిగే వేధింపులు అరికట్టాలని అన్నారు. ఆడపిల్లలు ధైర్యంగా హెల్ప్ లైన్ నెంబర్ 1098, 100 కు కాల్ చేసి వేధింపుల నుండి కాపాడుకోవాలని సూచి ంచారు. ఈ కార్యక్రమంలో ఆశ్రిత ఎన్జీవో కోఆర్డినేటర్ శోభారాణి, పాఠశాల ఉపాధ్యాయినులు ఇందిరా, పద్మజా, కవితా, ప్రసన్న, శైలజ, అంగన్వాడి టీచర్లు దాడి అరుణ, దాచేపల్లి జ్యోతి, కృష్ణవేణి తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేయాలి

పిఎసిఎస్ చైర్మన్ విరిగినేని అంజయ్య.

**నిడమనూరు డిసెంబర్6 ప్రభాతవార్త**



నిడమనూరు సహకార సంఘం చైర్మన్ అంజయ్య శుక్రవారం మాట్లాడుతూ రైతులు ప్రతి ఒక్కరూ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఉపయోగించు కోవాలని అన్నారు. నేటి వరకు వేంపాడు కొనుగోలు కేంద్రంలో రైతులు 236 మంది కొనుగోలు చేయగా బస్తాలు 34916 క్వింటాలు 13966.40 క్వింటాలకు మద్దతు ధర2320 మూడు కోట్ల 24 లక్షల 2048 మొత్తం బోనస్ 69 లక్షల 83000 మద్దతు ధర వచ్చింది. కనేకల్లు కొనుగోలు కేంద్రంలో 82 మంది రైతులకు పదివేల 648 బస్తాలు క్వింటాలకు 4259.20 క్వింటాలుకు 2320 మద్దతు ధర ప్రకారం 98 లక్షల 82 వేలు 344 రూపాయలు వారి ఖాతాల్లో జమ అయినట్లు సీఈవో జానయ్య తెలిపారు. నిడమనూరులో ఏఎంసీలో 11 మంది రైతులకు 1218 బస్తాలకు487.20 క్వింటాలు11 లక్షల30 వేలు 304 రూపాయలు రైతుల ఖాతాలో జమైనట్లు తెలిపారు.

## అంబేద్కర్ ఆశయాలను సాధించాలి

**చిలుకూరు డిసెంబర్ 6 ప్రభాత వార్త**



మండలంలోని బేతవోలు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు చందా శ్రీనివాస రావు మాట్లాడుతూ భారత సమాజాన్ని సమూలంగా ప్రజాస్వామిక రించిన గొప్ప విద్యావేత్త జాతీయవాది మేధావి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అని కొని యాడారు ఆయన ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు నడవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోటేశ్వరరావు వీరబాబు వెంకన్న ఉపేందర్ శ్రీరామ్ కృష్ణ వెంకటేశ్వర్లు లాలు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## మరమ్మతులు పట్టని అధికారులు

**నడిగూడెం, డిసెంబర్ 6, ప్రభాతవార్త.**



మండలంలోని రామాపురం 13 బి కొమరబండ మేజర్ కాలువ పక్కన ఉన్న ట్రాన్స్ఫార్మర్ , మూడు నెలల క్రితం వచ్చిన వరదల సందర్భంగా కూలిపోయి, నెలలు గడుస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని రైతులువాపోతున్నారు. యాసంగి వ్యవసాయ పనులు ప్రారంభమైనందున ట్రాన్స్ఫార్మర్ విషయంలో చొరవ చూపాలని రైతులు అంటున్నారు. అధికారుల దృష్టికి పలుసార్లు తీసుకువెళ్లినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు యుద్ధ ప్రాతిపదికన ట్రాన్స్ఫార్మర్లు మరమ్మతులుచేపట్టి ఆయకట్టు రైతులని ఆదుకోవాలని రైతులు, రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.

## నేరాలు-దారుణాలు

## గోశాలపై కిరాయి గుండాల దాడి

**ఆలేరు డిసెంబర్ 6 ప్రభాతవార్త**

ఆలేరు మండలం బహదూర్ పేట గ్రామంలోని శ్రీ సారబుద్ధ సావిత్రమ్మ లక్ష్మారెడ్డి గోశాల పై కుక్క నర్సింహులు . మరో వంద మంది కిరాయి గుండాలు జేసీబీల తో గోశాల పై దాడి చేసి పూర్తిగా ధ్వంసం చేశారు. గోశ్రాల షెడ్డు. గో ఉత్పత్తుల కేంద్రం షాపు, గోవుల దాణ షెడ్డు. గోమాత ల షెడ్డు. 200 గోమాత ల ఎండు గడ్డి పూర్తి గా దాడి చేసి పూర్తిగా ధ్వంసం చేశారు. గోమాత లకు నిలువ నీడ లేకుండా చేసి 10లక్షల ఆస్తి నష్టం చేశారు ఈ విషయమై ఆలేరు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కందుల శంకర్,జంపాల దశరథ, దయ్యాల సంపత్, జంపాల దశరథ, ఉప్పల బీరప్ప, చెక్క శేఖర్, పత్తి వెంకటేష్, వస్పర్ స్వామి, కమ్మపల్లి కుమార్, ప్రశాంత్ ఉన్నారు

## విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి

**మఠంపల్లి డిసెంబర్ 06 ప్రభాతవార్త:**



విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని రఘునాథపాలెం లో చోటు చేసుకుంది దీనికి సంబంధించి స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం మాదిపాడు గ్రామానికి చెందిన దేశినేని రామారావు (45) టీవీ కేబుల్ లైన్ కాంట్రాక్టర్ గా పని చేస్తూ ఇటీవల కిస్టాపురం నుండి నక్కగూడెం వరకు కేబుల్ కాంట్రాక్ట్ తీసుకొని రఘునాథపాలెం వద్ద కేబుల్ లైన్ వేస్తుండగా విద్యుత్ స్తంభానికి కేబుల్ లైన్ కడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు తండ్రి నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు మఠంపల్లి ఏఎస్ఐ బలరాం రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాడు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజుర్నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు

## అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే కఠిన చర్యలు

**కొండమల్లేపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త :**



అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని స్థానిక పోలీసులతో కలిసి పట్టుకున్నట్లు ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల మండల కేంద్రంలో అక్రమంగా తరలిస్తున్న 32 బస్తాల రేషన్ బియ్యం సుమారు 16 క్వింటాలు బియ్యాన్ని పట్టుకొని సదర్ వ్యక్తిపై కేసు నమోదు చేశారు.పోలీసుల వివరాల ప్రకారం పెద్దవూర, గుడిపల్లి మండలాల నుండి బొలెరో వాహనంలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు శుక్రవారం తెల్లవారుజామున మండలంలోని పెండ్లి పాకల ఎక్స్ రోడ్డు వద్ద తనిఖీలు నిర్వహించగా అక్రమంగా తరలిస్తున్న బియ్యాన్ని పట్టుకున్నట్లు తెలిపారు.రేషన్ బియ్యం తరలిస్తున్న రమావత్ రాము అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రజా పంపిణీ బియ్యాన్ని ఎవరైనా పక్కదారి పట్టిస్తే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారైనా సరే సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ లో సీజ్ చేయబడిన ద్విచక్రవాహనాలకు వేలం

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 6:** అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరిండెంట్ నల్లగొండ ఆధ్వర్యంలో ప్రొహిబిషన్ , ఎక్సైజ్ స్టేషన్ హాలియాలో ఎక్సైజ్ కేసులో సీజ్ చేయబడిన ద్విచక్ర వాహనం శనివారం ఉదయం:11:00 గంటలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కల్పన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు . కావున ఇట్టి వాహన వేలం పాట యందు పాల్గొనుటకు ఆసక్తి గల సభ్యులు శనివారం ఉదయం:11:00 గంటలకు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ హాలియా యందు 5,000 డిపాజిట్ చేసి పేరు నమోదు చేసుకోవాలని డిపాజిట్ తిరిగి చెల్లించబడునని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 6:** అనుముల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాలియా మున్సిపాలిటీ కార్యాలయం ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి అనుముల మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో హాలియా మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, మాజీ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజ రమేష్ యాదవ్, కౌన్సిలర్లు పిల్లి ఆంజనేయులు, తక్కెళ్ళపల్లి సైదులు, ప్రసాద్ నాయక్, మైనార్టీ నియోజకవర్గ సెల్ అధ్యక్షుడు మజహర్ మొయినిద్దీన్, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పాండు నాయక్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నె ర్మటి వెంకట్ రెడ్డి, పాంపాటి శ్రీనివాస్, గడ్డం రమణయ్య, నకరేకంటి సైదులు మాదిగ,నామిని సుధాకర్, కరెడ్ల నరసింహ, కుమార్,రాంరెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు







***కోదాడ, డిసెంబర్ 6, ప్రభాతవార్త***

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని పలు ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలలో కార్యాలయాలలో వివిధ రాజకీయ పక్షాలు సామాజిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...**అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు టి పి. సి. సి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ పారా సీతయ్యలు పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతి సంద ర్భంగా పట్టణంలోని హుజూర్ నగర్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ లిఖించిన రాజ్యాంగానికి అనుగుణంగా ప్రధాని ఇందిరాగాంధీ బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసింది అన్నారు. బలహీన వర్గాలకు, దళితులకు విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించి వారి అభివృద్ధికి ఎంతో పాటు పడ్డారు అని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపాటి. శ్రీను, ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు గంధం. యాదగిరి, షాబుద్దీన్, కోటిరెడ్డి, సుశీల రాజు, పెండెం వెంకటేశ్వర్లు, కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, మదర్,నిరంజన్ రెడ్డి, సుబ్బారావు, బాల్ రెడ్డి, ధన మూర్తి, పిడతల శ్రీను, గుండె పంగు రమేష్, పాలూరి సత్యనారాయణ,డేగా శ్రీధర్, బాగ్దాద్, దాదావలి,సైది బాబు, దావాల్ పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో....**బిఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ గారి 68 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని నిమ్మకాయల సెంటర్ వద్దగల డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ తీళిళీ పార్టీ అధ్యక్షుడు షేక్ నయీమ్ మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశంలో ప్రజలు స్వేచ్ఛగా సమానత్వంగా జీవించాలని రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలనే సదుద్దేశ్యంతో ఆయన ఎంతో కష్టపడి రాజ్యాంగాన్ని రచిస్తే, నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయన రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మానవ హక్కులకు విఘాతం కలిపిస్తూ ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని, సామాన్య ప్రజలు ఏమి తినాలో, ఏమి తినకూడదో అని ఆంక్షలు పెట్టి ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆయన విమర్శించారు. డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాగం సాక్షిగా దళిత గిరిజన బడుగు బలహీన మైనారిటీ వర్గాలు ఒకేతాటిపైకి వచ్చి మతోన్మాద దుష్ట పాలకులకు బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ మామిడి రామారావు, మేదర లలిత, మహిళా నాయకురాలు పిట్టల భాగ్యమ్మ, సంగిశెట్టి గోపాల్, కర్ల సుందర్ బాబు, చింతల లింగయ్య, చలిగంటి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో....** అన్ని వర్గాల ప్రజల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని పెద్ద మసీదు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు, బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్ కల్పించిన మహా నాయకుడని, కేవలం దళితులకే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగంలో హక్కులు కల్పించారని అంబేద్కర్ అందరివాడు అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు.పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ బాణాల అబ్రహం, జిల్లా నాయకులు ఏర్పుల శ్రావణ్ కోదాడ మండల అధ్యక్షులు నారకట్ల ప్రసాద్ పాల్గొన్నారు.

**కె ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో....** బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని స్థానిక కె ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి హడ్స రాణి అన్నారు. బి ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి పురస్కరించుకొని కళాశాలలో అంబేద్కర్ చిత్రపటానికి అధ్యాపకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోని అణగారిన వర్గాలకు సామాజిక, రాజకీయ న్యాయం తో పాటు అందరికీ విద్యా, ఉపాధి అవకాశాలు అందించేందుకు కృషి చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని మనకు మన అందించి ఒక గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థకు బాటలు వేసిన గొప్ప న్యాయ శాస్త్రవేత్త అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చందా అప్పారావు, అధ్యాపకులు బి.సైదిరెడ్డి, నిర్మల కుమారి, శ్రీలత, సత్యవాణి, పిడి ఫ్రాన్సిస్, లైబ్రేరియన్ మాతంగి యాకోబు, పల్లపాటి సైదులు, సైదమ్మ, ఎస్ఎం రఫీ,,విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం


### ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి...



**కోదాడ డిసెంబర్ 6 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా 92 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం అండగా ఉంటుందని, రాజకీయాలు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే తమ లక్ష్యమన్నారు. నియోజకవర్గ పరిధిలో 92 మంది లబ్ధిదారులకు రూ. 3522000 చెక్కులను పంపిణీ చేశారు. ప్రణాళిక బద్ధంగా అన్ని గ్రామాలకు సముచిత స్థానం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు సుందరి వెంకటేశ్వర్లు, మాతంగి బసవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలపై వినతి

***మునగాల డిసెంబర్ 6 ప్రభాతవార్త***



మండలం పరిధిలోని రేపాల గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో లీశివీ శ్రీనివాస్ కార్యదర్శి బ్రహ్మారెడ్డి లకు గ్రామంలో సమస్యల పైన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు తుమ్మ సతీష్ మాట్లాడుతూ రేపాల గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని ప్రధానంగా డ్రైనేజీ సమస్య. సైడు కాలువలో పూడికతీత . వీధి కుక్కల సమస్య. వానర సైన్యం గ్రామంలో సంచారం. కలుషితమైన త్రాగునీరు సమస్య దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ సభ నిర్వహించక పోవడంలో అధికారుల నిర్లక్ష్యం ఉందని . వెంటనే గ్రామ గ్రామ నిర్వహించి ప్రజలందరికీ తెలియపరచినట్లయితే పరిష్కారం దొరుకుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ స్థానిక నాయకులు సోంపంగు జానయ్య, గంట వెంకటేశ్వర్లు గండు రామస్వామి పేరెల్లి వెంకన్న సామాజిక సేవా కార్యకర్త పేరెల్లి బాబు. పింగిలి వెంకన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## అరెస్టు అప్రజా స్వామికం

**నడిగూడెం, డిసెంబర్ 6, ప్రభాతవార్త.** మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు తన్నీరు హరీష్ రావు అరెస్టు అప్రజా స్వామీ కమని మండల టిఆర్ఎస్ నాయకులు అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హైదరాబాద్ వెళుతున్న మండల బి ఆర్ ఎస్ నాయకులను శనివారము స్థానిక పోలీసులు అరెస్ట్ చేయడం సరైనది కాదన్నారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము చేసే అరాచకాలను ప్రశ్నిస్తే అరెస్టులకు పాల్పడటం ఎంత మేరకు సమంజసం అన్నారు. అరెసులను ఖండించారు. అరెస్ట్ అయిన వారిలో గ్రామ శాఖ అధ్యక్షుడు భువనగిరి ఉపేందర్, తెలంగాణ ఉద్యమకారుడు దున్న ప్రవీణ్, మేకల వీరబాబు, ఎండి రఫీ తదితరులు ఉన్నారు.

## క్రమం తప్పకుండా హాజరు కావాలి

***నడిగూడెం, డిసెంబర్ 6, ప్రభాతవార్త.***



స్థానిక కొల్లు లక్ష్మీ నరసమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు మరియు కళాశాల అధ్యాపకులతో ప్రిన్సిపాల్ విజయ నాయక్ ఆధ్వర్యంలో పేరెంట్ టీచర్ సమావేశం శుక్రవారం నిర్వహించడం జరిగింది. పేరెంట్స్ తమ పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో ఇబ్బందులు పడుతూ చదివిస్తున్నామని వారి ఉన్నతే మా ఆశ అని భావోద్వేగంతో ఈ సందర్భంగా మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ విజయ నాయక్ మాట్లాడుతూ.. క్రమశిక్షణతో ప్రతిరోజు కళాశాలకు వచ్చి అధ్యాపకులు చెప్పిన పాఠ్యాంశాన్ని శ్రద్ధగా విని మననం చేసుకున్నట్లయితే తప్పకుండా పరీక్షలలో ఉత్తీర్ణులు అవుతారని తద్వారా తల్లిదండ్రుల ఆశయ సాధన సాధ్యమవుతుందని అన్నారు. మంచిగా చదువుకొని ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తీర్ణత విద్యార్థులకు ఎంసెట్ కోచింగ్ ఇస్తున్నందున తల్లిదండ్రులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు కళాశాలలో హాస్టల్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వపరిపాలన దినోత్సవం

***నడిగూడెం, డిసెంబర్ 6, ప్రభాతవార్త.***



మండలంలోని సిరిపురం ప్రాథమిక పాఠశాల2 లో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన తీరు ఆకట్టుకుంది. డీఈవోగా ప్రదీప్, మండల విద్యాశాఖ అధికారిగా వెన్నెల, ప్రధానోపాధ్యాయుడిగా వర్షిత వ్యవహరించారు. మరి కొంతమంది విద్యార్థులు వివిధ హోదాలలో వ్యవహరించి విధులను సమర్ధవంతంగా నిర్వహించి అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు బుర్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికి తీసి వారిలో ఉత్సాహాన్ని కల్పించేందుకే స్వపరిపాలన దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, వెంకన్న, జ్యోతి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి



రైతు సంక్షేమం కోసం 60 వేల కోట్లు........
గత ప్రభుత్వం రైతుల పేరిట దోపిడీ చేసింది......
కాంగ్రెస్ ప్రతి పైసా రైతు సంక్షేమానికే వినియోగం.....
రుణమాఫీ అందని అర్హులకు త్వరలో పూర్తి చేస్తాం..
సంక్రాంతి వరకు రైతు బంధు జమ చేస్తాం.....
వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు....
రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్..
పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..

**కోదాడ, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని, అధికారంలోకి వచ్చిన సంవత్సరకాలంలోనే రైతుల కోసం రూ.60 వేల కోట్లు ఖర్చుపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్త మ్ కుమార్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో రూ. 20 కోట్లతో కాపుగల్లు నుండి రెడ్ల కుంట వరకు ఆర్ అండ్ బి, బీటీ రోడ్డు నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తో కలిసి వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభ కార్యక్రమం లో వారు మాట్లాడుతూ రుణమాఫీ అందని రైతులకు వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి అర్హులైన ప్రతి రైతు ఖాతాలో రుణమాఫీ జమ చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం రైతుల పేరిట ప్రజాదనాన్ని దండుకుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పైసాని రైతు సంక్షేమానికి ఖర్చు పెడుతుందని, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం 116 కోట్ల మహిళా ప్రయాణికుల పై 400 కోట్ల రూపాయలు చెల్లించిందని తెలిపారు. మహిళలకు రూ. 500 లకే గ్యాస్ సిలిండర్లు అంద చేసిందని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి ప్రతినిధి చింత కుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కోదాడ మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కోదాడ మాజీ సర్పంచ్ పారా సీతయ్య, మాజీ సర్పంచ్ తొండపు సతీష్, మండల పార్టీ అధ్యక్షులు తూమాటి వరప్రసాదరెడ్డి, మందలపు శేషు, మల్లెల రాణి బ్రహ్మయ్య, రేవూరి వెంకటాచారి, లక్ష్మణరావు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు సుందరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో ఢీకొని వ్యక్తి మృతి

*కట్టంగూర్, డిసెంబర్ 6, ప్రభాతవార్త*



ఆటో ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కలిమెర గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ప్రమాదానికి సంబంధించి కట్టంగూర్ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు అందించిన వివరాల ప్రకారం మండలంలోని కలిమెర గ్రామానికి చెందిన కట్ట మల్లయ్య(65) తన వ్యవసాయ భావి వద్ద నుండి ఇంటికి తిరిగి వస్తూ మార్గమధ్యంలో కలిమర గ్రామంలో రోడ్డు పక్కనుండి నడుచుకుంటూ వెళ్తుండగా అదే సమయంలో కట్టంగూరు వైపు నుండి ఈదులూరు వైపు వెళ్తున్న ఆటో నెంబర్ టీజీ 05టి 1237 నెంబర్ గల ఆటో యొక్క డ్రైవర్ కేతరాజు పాపయ్య, పందెనపల్లి గ్రామం అను అతడు తన ఆటోను అతివేగముగాఅజాగ్రత్తగా నడిపి మల్లయ్యను ఢీకొట్టాడు. దీంతో మల్లయ్య నుదుటన, కుడికన్ను భాగంలో బలమైన రక్తగాయాలు తగలగా అతడిని చికిత్స గురించి నలగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించేసరికి మార్గమధ్యంలో చనిపోయాడు. ఈమేరకు మృతుని కుమారుడు నగేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు వెల్లడించారు.

## అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

*నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 6*



నకిరేకల్ పట్టణము లో శుక్రవారం నాడు భారత రాజ్యాంగ నిర్మాత, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్.అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని ఆ మహనీయుని విగ్రహానికి పూలమాల వేసి ఘనమైన నివాళులర్పించిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రజిత శ్రీనివాస్ పూజం శంబయ గాజుల సుకన్య శ్రీనివాస్ కేతుపల్లి మండల అధ్యక్షులు కంపసటి శ్రీనివాస్ యాదవ్ మాచర్ల సైదులు కాశీరాం బడ్జెట్ సుందర్ వేమవరపు నరసింహ వెంకన్న గౌడ్ అంబేద్కర్ గంగాధర్ పద్మ సైదులు గౌడ్ భిక్షం రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన దైద

*నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 6*



ఈరోజు నకిరేకల్ పట్టణంలోని 68వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్జయంతి సందర్భంగా వారి విగ్రహానికి ఘనమైన నివాళులర్పించి జోహార్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులుఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉపేందర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మామిడికాయల నాగయ్య గాద చంద్రయ్య వంటపాక నాగయ్య యూసుఫ్ సాయి సాగర్ శేఖర్ నాగేష్ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## దారిని విస్తరించాలని ఎమ్మెల్యేకు రైతుల వినతి

*చిట్యాల రూరల్, డిసెంబర్ 06, ప్రభాతవార్త :*



చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామం పరిధిలోని శ్రీ తిరుమలనాథ స్వామి గుట్ట పక్క నుండి తమ వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు ప్రస్తుతం ఉన్న దారిని కొంతమేర విస్తరించాలని కోరుతూ ఆగ్రామానికి చెందిన పలువురు రైతులు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. తక్షణమే ఎమ్మెల్యే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి రైతులందరికీ ఉపయోగపడేలా తగిన పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, దేవాదాయ ధర్మాదాయ శాఖా అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో రైతులు ఏర్పుల నరసింహ, కుర్రు సత్తయ్య, ఏర్పుల వెంకన్న,మర్రి సత్తిరెడ్డి, మర్రి నాగిరెడ్డి, మర్రి రాంరెడ్డి, ముత్తయ్య, నల్లవెల్లి లింగయ్య, నల్లవెల్లి నరసింహతో పాటు పలువురు రైతులు ఉన్నారు.

## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

*చిట్యాల రూరల్, డిసెంబర్ 06, ప్రభాతవార్త :*



విద్యార్థులు చదువుతో పాటు సాహిత్యం, కళలు, క్రీడల్లో రాణించాలని, అప్పుడే ఉత్తమ లక్షణాలు ఏర్పడి మనిషి ఎదుగుదలకు దోహదం చేస్తాయని వట్టిమర్తి గ్రామవాసి డాక్టర్ నర్రా గోపాల్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆయన సుమారు రూ. 20 వేలతో కొనుగోలు చేసిన క్రీడా సామాగ్రిని శుక్రవారం ఆపాఠశాలలో జరిగిన సమావేశంలో ఇంచార్జ్ హెచ్ఎం ఎన్. యాదయ్యకు అందజేసి మాట్లాడారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంచితాయని, శారీరక అభివృద్ధి జరిగి తద్వారా మానసిక వికాసం పెంపొందుతుందని అన్నారు. తాను పుట్టిన నేలకు సేవ చేయాలనే దృక్పథంతో క్రీడా సామాగ్రిని కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. ఇంచార్జ్ హెచ్ఎం మాట్లాడుతూ గోపాల్ రెడ్డి దాతృత్వం వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసే అవకాశం లభించడంతో పాటు విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పెరుమాళ్ల ఆనంద్, యం. నీరజ, చంద్రయ్య, అనీస్ ఫాతిమా, ఎ. నరసింహ, విద్యార్థులు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పీటిసి బలరామ్

**కట్టంగూర్, డిసెంబర్ 6, ప్రభాతవార్త** మండలంలోని ముత్యాలమ్మ గూడెం గ్రామానికి చెందిన మెడబోయిన మారయ్య కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను మాజీ జడ్పిటిసి తరాల బలరామ్ ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, మాజీ సర్పంచ్ పుల్కరం లింగస్వామి మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కార్డింగ్ లింగస్వామి, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వడ్డె ఎసి సైదిరెడ్డి, గాదేపాక కన్నయ్య పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ, మారమ్మ దేవాలయాల స్థలంపై తహశీల్దార్ కు వినతి

*కట్టంగూర్, డిసెంబర్ 6, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో నిర్మితమైన ముత్యాలమ్మ దేవాలయం మరియు మారెమ్మ దేవాలయాలకు సంబంధించిన స్థలంలో రాళ్లుపాతిన విషయమై చొరవ తీసుకోవాలని కోరుతూ మండల కేంద్రానికి చెందిన పలువురు శుక్రవారం మండల తహసిల్దార్ గుగులోతు ప్రసాద్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం మాజీ అధ్యక్షులు చౌకోని జనార్దన్ గౌడ్, మాజీ ఉపసర్పంచి అంతటి శ్రీనివాస్, అంతటి నగేష్ అంతటి యాదయ్య చొగోని కన్నయ్యలు మాట్లాడుతూ మండల కేంద్రంలోని ముత్యాలమ్మ మారెమ్మ దేవాలయం గత వందలాది సంవత్సరాల క్రితం నుంచి ఇక్కడే ఉన్నదని దీనికి సంబంధించిన స్థలంలో కొంతమంది వ్యక్తులు రాళ్లు పాతటం సరైనది కాదని, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు, చుట్టూ తిరిగేందుకు స్థలం ఏనాటి నుంచి ఉందన్నారు. కావున ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు అట్టి స్థలాన్ని పరిశీలన చేసి ఆలయానికి ఇవ్వాలని ఈ సందర్భంగా వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా దీనిపై తగు విచారణ నిర్వహిస్తామని మండల తహశీల్దార్ వారికి హామీ ఇచ్చారు.



# నెర్మటలో వింత పెద్దమనుషులు

...వీరితోనే ఊరి సమస్యలు

...నాలుగు దోతులు..ఆరు పాయింట్లు...

ఈ పెద్ద మనుషులకు సమస్యని పెంచుడు తెలుసు, తుంచుడు తెలవదు.

ఎవరైనా పంచాయతీ తెంచితే ఇంత దబ్బున పరిష్కారిఇస్తే మెమెట్లా బతకాలి అంటారు.

**చండూరు,6డిసెంబర్,ప్రభాతవార్త:** చండూరు మండలంలోని నెర్మట గ్రామానికి చెందిన కొంతమంది ఆగడాలు రోజు రోజుకూ మితిమీరి పోతున్నాయని ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తూ తమ సమస్యలు ఎవరితో చెప్పుకుందామన్నా ,వెళ్లిన కొద్ది గంటల్లోనే వారికి కూడా భయభ్రాంతులకు గురిచూస్తూ తమవైపు తిప్పుకుని ,వారుకూడా తమ సమస్యను వినడానికి ఒత్తిడి చేస్తూ అలాగే ఉంచి ఈ సమస్యను తామే పరిష్కరించాలిగానీ ,మీరెవరు అంటూ ఇబ్బందులకు గురి చేస్తూ కొంతకాలంగా సమస్యలు సృష్టించే పెద్దమనుషులుగా చలామణి అవుతున్నారు. అలాగే కొంతకాలంగా చదువుల నిమిత్తం గ్రూప్స్,ఉన్నత విద్య హైద్రాబాద్‌లో చదువుతున్న విద్యార్థులను కూడా గ్రామ సమస్యల్లో ఇరికించి వారి పేర్లను పెట్టి కేసుల్లో




ఇరికించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అంతేకాకుండా మహిళలను కూడా చేయని తప్పులకు వారిని బాధ్యులను చేస్తూ పోలీస్ స్టేషన్‌లోపెట్టి భయభ్రాంతులకు,ఇబ్బందులకు గురి చేస్తూ తమ పంతం నెగ్గించుకుంటారు. ఇది అన్యాయమని ప్రశ్నిస్తే భూమి తగాదాలు, హద్దురాళ్లను పీకటం, బాట సమస్యలు సృష్టించడం,నీరు పోకుండా ఆపడంలాంటి సమస్యలు సృష్టిస్తూ వారు ఆగడాలకు అంతులేకుండా వ్యవహరిస్తూ పెద్దమనుషులుగా చలామణి అవుతున్నారు..భూ తగాదాల్లో రాజీ పడిన కేసులు లోక్ అదాలత్ కేసులు కూడా కాంప్రమైస్ కాకకుండా చేసి మొదటికి తెస్తారు. వీరు చేసే ఆగడాలను చూసి గ్రామ ప్రజలు అవాక్కయ్యే సంఘటన తమ గ్రామానికి చెందుతుందని భయభ్రాంతులకు గురవుతున్నారు.

# సమగ్రశిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

...యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గ్యార నరసింహ

**మునుగోడు,6డిసెంబర్,ప్రభాతవార్త:** మునుగోడు మండలంలో సమగ్రశిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మండల విద్యావనరుల కార్యాలయం ముందు శాంతియుత రిలే నిరాహార దీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు ఉద్యోగుల జెఏసి జిల్లా ప్రచార కార్యదర్శి సందపాక నాగరాజు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని ,అప్పటివరకు తమకు టైం స్కేల్ ఇవ్వాలని,ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు,ఆరోగ్య బీమా 10లక్షల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు పదవి విరమణ చేస్తున్న వారికి బెనిఫిట్స్ కింద 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గ్యార నరసింహ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ సమగ్రశిక్ష ఉద్యోగులను అందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు. యుటిఎఫ్ మునుగోడు మండల అధ్యక్షులు బి.రాములు,ప్రధాన కార్యదర్శి పెరిక నర్సింహ మాట్లాడుతూ ప్రభుత్వ,విద్యాశాఖ నియామకాల్లో ఎస్ఎస్ఏ ఉద్యోగు లందరికీ సమాన పనికి సమాన వేతనం కల్పించాలని కోరారు. అదేవిదంగా వరంగల్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధర్నా పాయింట్ వద్దకు వచ్చి మా నిరసనలకు మద్దతు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత సచివాలయంకు పిలిపించి మీ డిమాండ్ నెరవేర్చేవిదంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని,ఆ మాటలు నిలబెట్టుకోవాలని డిమాండ్




చేశారు.గట్టుప్పల మండల అధ్యక్షులు ఓగోటి శంకరయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పని చేస్తూ విద్య అభివృద్ధికి పాటుపడుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని అప్పటివరకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలన్నారు.కెజిబివి నాయకురాలు రేణుక మాట్లాడుతూ ఈ నిరసన నేటి నుండి మూడు రోజుల వరకు కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి ఎంఐఎస్ కోఆర్డినేటర్స్ ,డాటా ఎంట్రీ ఆపరేటర్స్,మెసేంజర్ స్కూల్ కాంప్లెక్స స్థాయిలో సిఆర్‌పి పాఠశాల పార్ట్‌టైం ఇన్స్పెక్టర్ కెజిబివి వారు నిరాహార దీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో సతీష్,నరసింహ, సైదులు, ఇందిరా, శైలజ, ధనలక్ష్మి, స్వాతి, భాగ్యమ్మ, ధనమ్మ, గీత,రేణుక,రాజమ్మ,రమణ,,దివ్య, చంద్రమౌళి,వసంత,తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈవోకు సమ్మె నోటీసు

... సమగ్రశిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు

చండూరు,6డిసెంబర్,ప్రభాతవార్త:



చండూరులో గల స్థానిక మండల వనరుల కేంద్రం దగ్గర విద్యాశాఖలో పని చేస్తున్న సమగ్రశిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు రాష్ట్ర జెఏసి కమిటీ పిలుపు మేరకు శుక్రవారం మండల విద్యాధికారికి రిలే,సమ్మె నోటీసు అందజేశారు. ఇందులో భాగంగా రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సాయిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అప్పటి పిసిసి అధ్యక్ష హోదాలో సమగ్రశిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని ,అది తక్షణం వీలుకాని పక్షంలో పేస్కేలు అమలుచేస్తామని అప్పటి తమ హనుమకొండ దీక్ష శిభిరానికి వచ్చి హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్నప్పటికీ ఏ హామీని కూడా నెరవేర్చలేదని ,వెంటనే ఇచ్చిన హామీని నెరవేర్చాలని దశలవారి ఆంధోళన కార్యక్రమాలు చేపడుతన్నామని తెలిపారు. ఈ కార్య క్రమంలో మండలంలోని విద్యా శాఖలో పని చేస్తున్న ఎంఆర్సి స్టాఫ్, కోఆర్డినేటర్ రవికుమార్,డాటా ఎంట్రీ ఆపరేటర్ నాగభూషణ చారి,సాయిలు మెసేంజర్ సిఆర్‌పిలు సైదులు ,మహేష్, స్వామి, ఐఆర్పిలు ,పిటిఐలు, మంగ తాయమ్మ ,జ్యోతి, వరలక్ష్మి, కెజిబివి ఉద్యోగులు అరుణ,పిజిసిఆర్‌టి జెనిత, ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# రాజగోపాల్‌రెడ్డి సేవా స్ఫూర్తితోనే ఆర్థిక సహాయం

...పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు



**మునుగోడు,6డిసెంబర్,ప్రభాతవార్త:** మునుగోడు మండల కేంద్రంలోని 1వ వార్డుకు చెందిన మేకల అనిల్ కొంత కాలంనుండి ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతుండగా,ఇట్టి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరెళ్ల సైదులు స్పందించి వారి కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేసే సేవను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వచ్చానని ,ఆయన ఆశయాలను ఆచరణలో పెడతానని అన్నారు.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు,మాజి సర్పంచ్ మిర్యాల వెంకన్న,దుబ్బ రవి,పందుల ఉదయ్,దుబ్బ ప్రభాకర్,పందుల లక్ష్మణ్, రావిరాల కుమారస్వామి, దొమ్మాటి లింగస్వామి, దుబ్బముత్యాలు, వనం సైదులు,వార్డు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.




# ఎంఈవోకు సమ్మె నోటీస్ అందించిన సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు

నాంపల్లి,6డిసెంబర్,ప్రభాతవార్త:




నాంపల్లి స్థానిక మండల వనరుల కేంద్రం దగ్గర విద్యాశాఖలో పని చేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు రాష్ట్ర జెఏసి కమిటీ పిలుపు మేరకు శుక్రవారం మండల విద్యాధికారికి రిలే సమ్మె నోటీస్ అందజేశారు. ఇందులో భాగంగా మొదటిరోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా మండల యుటిఎఫ్ అధ్యక్షులు జింకల సత్య నారాయణ మాట్లాడుతూ తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన కోరికలు తీర్చాలని అన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నెరవేర్చాలని అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు యుటిఎఫ్ అండగా ఉంటుందని తన మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఉపాధ్యక్షులు కె.కృష్ణవేణి, మండలం లోని విద్యాశాఖలో పని చేస్తున్న ఎంఆర్‌పిలు, ఐఆర్పిలు, పిటిఐలు,కెజిబివి ఉద్యోగులు పాల్గొన్నారు.

# చెట్టిమల్ల విక్రమ్ మృతి బాధాకరం

...ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చింతపల్లి,6డిసెంబర్,ప్రభాతవార్త:** మండల పరిధిలోని గడియ గౌరారం గ్రామానికి చెందిన చెట్టిమల్ల వెంకయ్య,వెంకటమ్మ కుమారుడు విక్రమ్ ఆకస్మిక మరణం వారి కుటుంబానికి తీరని లోటని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం మాజి సర్పంచ్ ఉజ్జిని హేమలత నరేందర్‌రావు, గుండెబోయిన శ్రీశైలం యాదవ్‌లు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి,పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. విక్రమ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. వారి వెంట ఉజ్జిని రఘు రామ్‌రావు, మాజి ఎంపిటిసి కంబాలపల్లి స్వాతిగిరి,నాగమళ్ల యాదగిరి, ఆదిరాల కృష్ణయ్య, గుండెబోయిన సైదులు తుళ్ల రమేష్, కంబాల పల్లి సైదులు,కంబాలపల్లి జంగయ్య, నారిమల్ల యాదయ్య,షేక్ ముబీన్, కంబాలపల్లి శేఖర్, ఉడుత మరయ్య,ఈద కృష్టపరి, కంబాలపల్లి సోని,నర్సింహా, చెట్టిమల్ల యేసు, ఆనంద్ ,నాగార్జున,నారిమల్ల ప్రకాష్,తదితరులు ఉన్నారు.

# డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**పెద్దవూర, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఉన్న పీడీత వర్గాల అభ్యున్నతికై నిరంతరం పోరాడిన బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్య క్రమంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు దొంతాల నాగార్జున, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు, కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు దోరేపల్లి మల్లయ్య, బీసీ సంఘం నాయకులు వెంకటయ్య గౌడ్, ఎమ్మార్పీఎస్ పెద్దవూర మండలా ధ్యక్షుడు ఆదిమల్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి తరి రవికుమార్, పొట్టెపాక వెంకన్న, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సభకు భారీగా తరలి రావాలి

*చిట్యాల, డిసెంబర్ 6, ప్రభాతవార్త*



ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా నల్లగొండలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు చిట్యాల మండలం నుండి రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి రావాలని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుకు శంకుస్థాపన పనులు చేసి నట్లు తెలిపారు. తర్వాత కాలంలో వచ్చిన ప్రభుత్వాలు ప్రస్తుత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి పేరు వస్తుందని బ్రమపడి నిధులు కేటాయించ డంలో నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు గురించి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శ లను వెనక్కి తీసుకోవాలని లేనట్లయితే నియోజకవర్గంలో తిరిగనీయమని హెచ్చరించారు. ఉనికిని కాపాడుకోవడం కోసమే విమర్శలు చేస్తున్నారని అన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలల ప్రాజెక్టు అని అన్నారు. ముఖ్యమంత్రి బహిరంగ సభకు రైతులు, ప్రజల అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, మాజీ జెడ్పిటిసి శేపూరి యాదయ్య, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, పార్టీ ఎస్సీ జిల్లా కన్వీనర్ బోడ స్వామి, ఎద్దులపురి కృష్ణ, ఇబ్రహీం, ఎడ్ల మహాలింగం, పాల శివ తదితరులు ఉన్నారు.

## ఏ ముఖం పెట్టుకొని ముఖ్యమంత్రి వస్తున్నాడు

*నార్కట్పల్లి డిసెంబర్ 06 ప్రభాత వార్త*



ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు క్షమాపణ చెప్పి జిల్లా పర్యటన చేయాలని మండల అధ్యక్షులు కొరివి శంకర్ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి ఈ విధంగా మాట్లాడారు ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం గడుస్తున్న ఇప్పటివరకు ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీ లలో ఒకటి కూడా పూర్తిగా నెరవేర్చలేదు అని జిల్లాకు ముఖ్యమంత్రి వస్తుండని సంకలు గుద్దుతున్న స్థానిక మంత్రి మరియు ఎమ్మెల్యే మీరు ఇచ్చిన హామీలు ఒక్కటైన నెరవేర్చిన! పునర్ వైభవం తెస్తానన్న, నార్కట్ పల్లి బస్ డిపో అట్లనే ఉన్నది. ఏర్పాటు చేస్తానన్న అమ్మంబోలు మండలం అట్లనే ఉన్నది. నార్కట్ పల్లి మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న రోడ్డు. అభివృద్ధికి నోచుకోని చెరువుగట్టు దేవాలయం. ఉదయ సముద్రంలో ఒక తట్టెడు మట్టి తీయలేదు ఒక ఎకరానికి నీరు ఇయ్యలేదు అయినా ప్రారంభం చేస్తున్నందుకు ఏ ముఖం పెట్టుకొని వస్తున్నారు. రెండు లక్షల రుణమాఫీ అట్లనే ఉన్నది మహిళలకు 2500 అట్లనే ఉన్నది నిరుద్యోగ భృతి అట్లనే ఉన్నది రైతుబంధు 7500 అట్లనే ఉన్నది స్థానిక ఎమ్మెల్యే మరియు మంత్రిగారు ఒకసారి ఆత్మ విమర్శలు చేసుకోవాలి. ఎందుకు ముఖ్యమంత్రి జిల్లాకు వస్తుండు అని విమర్శించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మేడబోయిన శ్రీనివాస్ నడింపల్లి శ్రవణ్ కుమార్ మండల నాయకులు నోముల నాగరాజు అంతటి రవి కన్నబోయిన నరసింహా పాలకూరి రమేష్ ఉంద్రతి అంజి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయం లో అయ్యప్ప భక్తులకు నిత్యాన్నదానం

*నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 6*



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గల పన్నాలగూడెం పెద్ద చెరువు పక్కన శ్రీశ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాలాధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా శుక్రవారం నాడు ముంజ ముత్తయ్య నాగమ్మ దంపతులు మరియు వారి కుమారులు అశోక్ కుమార్ గౌడ్ మోనిక దంపతులు అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వా వి లాల నాగఫణి శర్మ వావిలాల త్రినేత్ర శర్మ గార్లు అనంతరం ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ రఘునందన్ రెడ్డి గురు స్వాములు నారీ రామచంద్రస్వామి శేషరాజుపల్లి వీరస్వామి అన్నదానం కమిటీ సంజీవరెడ్డి స్వామి వెంక రెడ్డి స్వామి మరియు స్వాములు అక్కెనపల్లి సోమయ్య గురు స్వామి శేషరాజు పల్లి యాదయ్య స్వామి కొత్తపెల్లి వెంకటేశ్వర్లు స్వామి అంబటి రామకృష్ణ స్వామి బీనబోయిన లక్ష్మయ్య స్వామి టి సురేష్ స్వామి వి శివ స్వామి శేషరాజుపల్లి చంద్రశేఖర్ స్వామి గంధం అశోక్ స్వామి అంబటి మహేష్ స్వామి మేడిపల్లి రవి స్వామి ఇంద్రకంటి నాగరాజు స్వామి దొంగలి నరేష్ స్వామి మాతంగి సన్ని స్వామి ముద్రబోయిన సైదులు స్వామి పసుల మురళి స్వామి నారగోని సుదర్శన్ స్వామి శేషరాజు పల్లి రామచంద్రు స్వామి గైగుల దేవేందర్ స్వామి బీన బోయిన భద్రయ్య స్వామి కన్నం నాగరాజు స్వామి నారగోని సైదులు స్వామి కొర్ర పిడత సందీప్ స్వామి గుండబోయిన గణేష్ స్వామి కొత్తపెల్లి గిరిబాబు స్వామి నోముల శ్రీకాంత్ స్వామి తదితర స్వాములు పాల్గొన్నారు

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులు

**ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాచర్ల సైదులు మాదిగ**

**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 6** నకిరేకల్ మున్సిపాలిటీలో శుక్రవారం నాడు భారత రాజ్యాంగ నిర్మాత దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి సందర్భంగా మాచర్ల సైదులు మాదిగ ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలోని స్థానిక బస్టాండ్ దగ్గర ఉన్న ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి వేముల వీరేశం శాసనసభ్యులు నకిరేకల్ పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ పూజార్ల శంబయయ్య, నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ ,నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ బాలయ్య,నకిరేకల్ మున్సిపల్ వైస్ చైర్మన్ మురారి శెట్టి కృష్ణమూర్తి , రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గాజుల సుకన్య శ్రీనివాస్,మాజీ ఎంపీపీ లింగాల వెంకన్న, నకిరేకల్ శివాలయం చైర్మన్ ఉప్పల రమేష్ నకిరేకల్ కౌన్సిలర్లు యాసారపు వెంకన్న, వంటపాక శ్రీకాంత్, మట్టపల్లి వీరు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నకిరేకంటి ఏసు పాదం,బొజ్జసుందర్, మంగినపల్లి రాజు కొండ వెంకన్న, వేమవరపు నరసింహా రావు, శిగ శీను, బొప్పనియాదగిరి దళిత సంఘాల నాయకులు చెడిపల్లి కాశీరాం ,వంటపాక తిరుపతయ్య ,వంటపాక అంబేద్కర్,గుండ్లపల్లి యాదగిరి, గోస్కొండ రమేష్ ,ఇరుగు రఘు, బాంబే శీను, వంటపాక అశ్విన్ కాంగ్రెస్ పార్టీ మహిళా సంఘాల నాయకులు బైరంశెట్టి స్వప్న ,గంగాధరిపద్మ, చిట్యాల నిర్మల మరియు తదితరులు పాల్గొన్నారు






## పూలమాలవేసి నివాళులర్పించిన దైద రవీందర్



**కేతేపల్లి, డిసెంబర్ 06, ప్రభాతవార్త:** కేతేపల్లి మండలం కాసనగోడు గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ రావిరాల దయాకర్ అమ్మ రావిరాల కౌశల్య మృతి చెందడంతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గార్లపాటి రవీందర్‌రెడ్డి, బీరోలు ఉపేందర్‌రెడ్డి, కాసనగోడు గ్రామశాఖ అధ్యక్షుడు తిరుపతి శ్రీనివాస్ బొప్పారం గ్రామశాఖ అధ్యక్షుడు శివయ్య, సింగిల్ విండో డైరక్టర్ కేసయ్య, సోమయ్య, నగేష్ ముదిరాజ్ ముదిరాజ్ బిక్షం రాయవరాల్ రమేష్, శ్యామల, నగేష్, టంగుటూరి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల రెండు రోజుల నిరసన దీక్ష

*కేతేపల్లి, డిసెంబర్ 06, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలంలోని స్థానిక మండలం వనరుల కేంద్రం నందు విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగులు డిసెంబర్ 6,7 తేదీలలో రిలే నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కంచర్ల మహేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని లేని పక్షంలో 9వ తేది నుండి నివధిక సమ్మెకు వెళ్తామని తెలియజేశారు. ఈ ప్రభుత్వం సమగ్రశిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చి సంవత్సరం పైన అవుతున్న ఇప్పటికే నెరవేర్చలేదని, చాలీచాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్న మా ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరణ చేసి మా న్యాయమైన డిమాండ్‌లు నెరవేర్చాలని తెలియజేశారు.నల్లగొండ ఇజల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా మహిళ అధ్యక్షురాలు గుమ్మల మంజుల రెడ్డి మాట్లాడుతూ కెజిబివి ఉద్యోగస్తులందరూ తప్పనిసరిఆ రిలే నిరాహార దీక్షలు మరియు నిరవధిక సమ్మెకు అందరూ పాల్గొనాలని కోరారు. స్థానిక జెడ్పిహెచ్ఎస్ కేతేపల్లి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు యానాల నర్సిరెడ్డి, నిరసన దీక్షకు మద్దతును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి బంటు రవి, సిఆర్‌పి ఆవుదొడ్డి మల్లయ్య, కోఆర్డినేటర్ పొన్న సైదులు, మెసెంజర్ రాజేందర్, పిటిఐ సుజాత, రేవతి, కెజిబివి సిఆర్‌టి ఉమాదేవి, ఎఎన్ఎం జానకి, క్రాఫ్ట్ టీచర్ రామేశ్వరి, కెజిబివి నాన్ టీచింగ్ స్టాఫ్ మరియమ్మ, నాగమణి, మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయాలి

**చిట్యాల, డిసెంబర్ 6, ప్రభాతవార్త** అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా వైఫల్యాలపై బిజెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు పార్టీ శ్రేణులు ప్రజలు రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ నాయకుడు చికిలంమెట్ల అశోక్ పిలుపునిచ్చారు. ఆరు అబద్ధాలు 66 మోసాలు నినాదంతో సరూర్నగర్ స్టేడియంలో నేడు నిర్వహించు బహిరంగ సభకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ లు ముఖ్య అతిథులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు.

# మహిళల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి






**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 6:**

మహిళల ఆర్థిక బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని సాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హాలియాలోని లక్ష్మీనరసింహ గార్డెన్స్ లో మహిళా సంఘాల సంక్షేమం కోసం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవ సభలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మహిళలే కీలకమని గత ప్రభుత్వం ఆర్టీసీని నిర్వీర్యం చేసిందని ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలు అమలుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేసిందన్నారు. గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్లు వాడకం గల వినియోగదారులకు ఉచిత విద్యుత్ అమలు చేశామని, గ్యాస్ సిలిండర్ కు 500 రూపాయల సబ్సిడీ, రైతులకు క్వింటా ధాన్యానికి 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని, సుమారు 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామన్నారు. కెసిఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు ఒకవైపు వడ్డీలు కడుతూ మరోవైపు అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. మాజీమంత్రి జానారెడ్డి స్ఫూర్తితో తన సొంత నిధులు 1.25 లక్షల రూపాయలతో సాగర్లో బీసీ రెసిడెన్షియల్ విద్యార్థుల కోసం బ్రిడ్జిని నియోజక వర్గం లో 7300 మంది హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, కళాశాల విద్యార్థులకు డిస్క్ బెంచ్ లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నెల్లికలు లిఫ్టు మంత్రి ఉత్తం సహకారంతో త్వరలోనే ప్రారంభించి రైతులకు సాగునీరు అందిస్తామని, మరో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో 5000 ఇందిరమ్మ ఇళ్లను పేదలకు అందించనున్నట్లు తెలిపారు. రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో ముకుందాపురం నుంచి అల్వాల్ అడ్డు రోడ్డు వరకు రోడ్డును పొడగించనున్నట్లు, మహిళలకు సహకార సంఘాల ద్వారా బ్యాంకు రుణాలు అందిస్తున్నామని అందులో భాగంగా 4,272 సంఘాలకు 191 కోట్లు అందించామని, పాడి పరిశ్రమ ద్వారా 55 మందికి గేదెలను అందించామని, శ్రీనిధి కింద 16 కోట్లకు గాను 4కోట్లు అందించడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ లు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి , అంకతి సత్యం, నాయకులు ఎడవల్లి నరేందర్రెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్ ఆంగోతు భగవాన్ నాయక్, కలసాని చంద్రశేఖర్, చింతల చంద్రారెడ్డి, రాజా ప్రసాద్, గౌని రాజా రమేష్ యాదవ్, పిల్లి ఆంజనేయులు, మల్ రెడ్డి భాను, తహసిల్దార్ రఘు, ఏపీఎం కళావతి, నకిరేకంటి సైదులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

**హాలియా, ప్రభాత వార్త, డిసెంబర్ 6:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ మాదిగ ఉద్యోగుల సమాఖ్య గౌరవాధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ అన్నారు. శుక్రవారం అనుముల మండలం నాయుడుపాలెం గ్రామం లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మాదిగ ఉద్యోగుల సమాఖ్య, మాదిగ మహిళా సమాఖ్య ఆధ్వర్యం లో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో తాడిత పీడిత, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగం లో ప్రత్యేక హక్కులను కలిపించి , అట్టడుగు వర్గాల చైతన్యానికి, అన్ని రంగాల్లో వారి అభివృద్ధి కోసం , అట్టడుగు



వర్గాల్లో ఆత్మగౌరవం పెంపొందించేందుకు తన జీవితాంతం అలుపెరుగని కృషి చేసిన గొప్ప మానవతావాది అని కొనియాడారు. కార్యక్రమంలో విశ్రాంత ఏ.ఎస్.ఐ, యడవెల్లి సోమశంకర్, మాజీ ఎం పి టి సి. రమావత్ సర్దార్ నాయక్, , మాజీ వార్డు సభ్యులు యడవెల్లి రమేష్, మందా లక్ష్మీ, యడవెల్లి సునీత, బాణావత్ నర్సింగ్, మందా జయంత్ రామ్, యడవెల్లి సోమమ్మ, చనగళ్ల చిన మారమ్మ, మందా వెంకటమ్మ, దరావత్ చరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

...ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి,6డిసెంబర్,ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్అని,ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృసి చేయాలని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్థంతి వేడుకల్లో భాగంగా చింతపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మెల్యే బాలు నాయక్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడుతూ అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత దేశానికి రాజ్యాంగాన్ని రచించి దేశ ప్రజలందరికీ న్యాయం ,స్వేచ్ఛ సమానత్వంతోపాటు పేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు అంబేద్కర్ కృషి చేశారని అన్నారు.అంబేద్కర్ ఆశయ సాధనకోసం అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటి చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మండల పార్టీ నాయకులు అంగిరేకుల నాగభూషణం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటయ్యగౌడ్, మాజి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, కోఆప్షన్ సభ్యులు జహంగీర్,రియాజ్ పాషా, కోశాధికారి కొండల్యాదవ్,గోవిందు రవి, మాజి ఎంపిటిసిలు కాసారపు శ్రీనివాసులు, నర్సింహా,చెట్టుపల్లి రాములు,గార్లపాటి వెంకటయ్య,ఆరెకంటి జగన్,ఎల్లంకి కిషన్,చెట్టుమల్ల చిరంజీవి,తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఏటీఎంను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 6:**

హాలియాలో నీ పేరూర్ రోడ్ నందు హిటాచి ప్రైవేట్ ఫైనాన్స్ వారి సహాయంతో రామాంజిరెడ్డి ఏర్పాటు చేసిన ఏటీఎం మిషిన్ ను హాలియ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతు ఎటిఎం లేకున్నా ఫోన్ స్కానర్ ధ్వారా డబ్బులు విత్ డ్రా చేసుకోవచ్చు అని ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోట నాగిరెడ్డి, సైదిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించిన డాక్టర్ కేశవులు

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 6**

సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ భారతదేశం జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ నల్లగొండ పట్టణంలోని డి ఈ ఓ కార్యాలయమువద్ద గలభారతరత్న అవార్డు గ్రహీత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం డాక్టర్ కేశవులు మాట్లాడుతూ ప్రపంచ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారతదేశానికి కావలసినట్లు భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహా మేధావి అని భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం జరిగేలా రూపొందించిన గొప్ప వ్యక్తి అని ఆయన ఆశయాలు సాధనకు అందరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో విజయ రూప ఆదిత్య శోభారాణి లక్ష్మి క్రాంతి యాదవ్ దయాకర్ ఎన్ ఆర్ ప్రసాద్ తదితరులుపాల్గొన్నారు




# యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

..ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి,6డిసెంబర్,ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగాలకోసం ఎదురు చూడకుండా యువత స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన నిరుద్యోగి రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై రెస్టారెంట్ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు.తొలుత రెస్టారెంట్ సిబ్బంది ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ప్రైవేట్ రంగాల్లో అందివస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వ ఉద్యోగాలకోసం ఎదురు చూడకుండా యువత స్వశక్తితో ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ మరింతమందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, మాజి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, కోశాధికారి కొండల్ యాదవ్, మాజి ఎంపిటిసిలు కాసారపు శ్రీనివాస్, ఎలిమినేటి నర్సింహ,మాజి కోఆప్షన్ సభ్యులు రియాజ్ఫాషా, జహంగీర్, చెట్టుపల్లి రాములు, చింతపల్లి గ్రామశాఖ అధ్యక్షులు గోవిందు రవి, చెన్నపాక నరేష్, మునుకుంట్ల శేఖర్,గార్లపాటి వెంకటయ్య, మెండె శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

# మూడవత్ పకిర మృతి బాధాకరం

**నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,**

**దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్.**

**కొండ మల్లె పల్లి ప్రభాత వార్త డిసెంబర్ 6.** కొండమల్లేపల్లి మండలం బుడ్డోని తండాకు చెందిన మూడవత్ పకీర్ బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం బుడ్డోని తండాలో మూడవత్ పకిర కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.పకిర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి తెలిపారు. పకిర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట గిజువి శ్రీ,రమావత్ తులిసిరము, వెంకటయ్య, జగ్రు భావోజీ తదితరులు ఉన్నారు.



# గురుకులల గేట్లకు తాళం వేయడం బాధాకరం: జక్కి నగేష్

బీబీనగర్ డిసెంబర్ 6, (ప్రభాతవార్త):

గురుకుల పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు తెలుసుకునేందుకు వెళ్లిన బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులను గేటు వద్ద నిలబెట్టి తాళం వేయడం బాధాకరమని బీఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ అన్నారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల సందర్శించగా ప్రిన్సిపాల్ అనుమతించకపోవడంతో పాఠశాల గేటు ముందు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రం గురుకులాల పాఠశాల విద్యార్థులు కల్తీ ఆహారం తిని ఆసుపత్రుల పాలవుతున్న చనిపోతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం విడ్డూరం అని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థ గాడితప్పిందని హస్తావ్యస్తంగా మారిన గురుకుల పాఠశాలలో మెరుగైన మసులు కల్పించాలన్నారు. గురుకులాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనంతో పాటు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. యువకుల పాఠశాలకు విచ్చేసిన విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో అమలు చేసిన విధంగా ఈ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా చర్యలు చేపడతామని విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు పచ్చిమట్ల వంశీ గౌడ్, ఎండి మున్న, కోరుకంటి వేణు, మర్రి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



# 15న చౌటుప్పల్ లో జరిగే సిపిఎం బహిరంగ సభను జయప్రదం చేయండి:

## రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి

బీబీనగర్ డిసెంబర్ 6, (ప్రభాతవార్త):

ఈనెల 15న చౌటుప్పల్ లో జరుగు సిపిఎం బహిరంగ సభను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం బహిరంగ సభ వాల్ పోస్టర్స్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 15, 16, 17 తేదీలలో చౌటుప్పల్ పట్టణంలో జరుగు సిపిఎం జిల్లా 3వ మహాసభల సందర్భంగా 15న చౌటుప్పల్ బస్టాండ్ పక్కన గొప్ప బహిరంగ సభ జన జాతర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బహిరంగ సభకు మండలంలోని పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి లు హాజరై సభలో మాట్లాడుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, కార్యదర్శివర్గ సభ్యులు కందాడి దేవేందర్ రెడ్డి, ఓవల్ దాస్ సతీష్, నాయకులు మంద కిరణ్ కుమార్, ఓవల్ దాస్ హరికృష్ణ, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



# వికలాంగుల పరిరక్షణ చట్టాన్ని అమలు చేయాలి

## డిసెంబర్ 10న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి ..

### జిల్లా అధ్యక్షులు సురుపంగా ప్రకాష్

భువనగిరి రూరల్ డిసెంబర్ 6 (ప్రభాత వార్త :

యాదాద్రి భువనగిరి జిల్లా వికలాంగుల ముఖ్య నాయకుల సమావేశం శుక్రవారం జిల్లా అధ్యక్షులు సురుపంగా ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు వికలాంగుల పెన్షన్ 6000 కు పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడుస్తున్నప్పటికీ వికలాంగులను పట్టించుకోకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగుల పెన్షన్ పెంపు కోసం డిసెంబర్ 10న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమానికి వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 2016 వికలాంగుల పరిరక్షణ చట్టాన్ని అమలు చేయడం కోసం వెంటనే మార్గదర్శకాలు ఇవ్వాలని, జిల్లాలో ఖాళీగా ఉన్న బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామి, జిల్లా కోశాధికారి కొత్త లలిత, జిల్లా కమిటీ సభ్యులు కీసర వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు కేతావత్ మురళి, మండల నాయకులు శ్రీహరి, పోశయ్య తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## చెవిలో పూలు పెట్టుకొని కలెక్టరేట్ ముందు నిరసన

భువనగిరి రూరల్ డిసెంబర్ 6 (ప్రభాతవార్త

:సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులు శుక్రవారం చెవిలో పువ్వులు పెట్టుకొని వినూత్న రీతిలో జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ ముందు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మంగ పాండరి మాట్లాడుతూ గత సంవత్సరము సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిన అప్పటి పిసిసి అధ్యక్షుడు, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చే సంవత్సరం గడుస్తున్నప్పటికీ మా సమస్యలు గాలికి వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనాలతో, శ్రమ దోపిడికి గురవుతూ, ఎటువంటి అలవెన్సు లేకుండా 61 సంవత్సరాలు నిండినవారు రాష్ట్రవ్యాప్తంగా290 మంది రిటైర్ అయ్యారని, ఎంతోమంది విధి నిర్వహణలో దుర్మరణం పాలయ్యారని వారి భార్యా పిల్లలు ఆర్థికంగా కొట్టుమిట్టాడుతున్నారని ప్రభుత్వము పట్టించుకున్న పాపాన పోలేదని ఆందోళన వ్యక్తం చేశాడు. మమ్ములను పిలిపించి మా డిమాండ్లనుఅంగీకరించనీ పక్షంలో ఈనెల 10 నుంచి నిరవేదిక సమ్మె చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ లోని వివిధ విభాగాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు






# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి: గోలి నరేందర్ రెడ్డి

బీబీనగర్ డిసెంబర్ 6, (ప్రభాతవార్త):

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంజాల పెంటయ్య గౌడ్ భాస్కర్ లక్ష్మీనారాయణ, సోమారం శంకర్, అమరేందర్, మద్దూరి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలపై కళయాత్ర

అడ్డగూడూరు, డిసెంబర్ 06 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం అమలు సంక్షేమ పథకాలపై ప్రజా పాలనవిజయోత్సవ కార్యక్రమాల్లో భాగంగా మండల కేంద్రంలో శుక్రవారం సాంస్కృతిక సారధి యాదాద్రి జిల్లా కళాబృందం సభ్యులు కళాయాత్ర నిర్వహించారు. రైతు రుణమాఫీ, గృహలక్ష్మి, గృహజ్యోతి, మహిళలకు ఉచిత బస్సు, రాజీవ్ ఆరోగ్యశ్రీ అమలుపై కళాకారులు ఆటపాటలతో కళజాత ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు బోనాల నరేందర్, మైసొల్ల సురేష్, సంధ్య రైతులను పాల్గొన్నారు.

# అంగన్వాడి చిన్నారులకు దుస్తుల పంపిణీ:

ఆత్మకూరు(ఎం) డిసెంబర్ 6 (ప్రభాత వార్త:

మండలంలోని అంగన్వాడి కేంద్రంలో విద్య అభ్యసిస్తున్న చిన్నారులకు శుక్రవారం టిడిపిఓ..జోష్న దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 05 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు ధనమ్మ, అండాలు మరియు ఆయాలు పాల్గొన్నారు.



# యాదాద్రపవర్ ప్లాంట్ నల్లగొండ జిల్లాకే మణిహారం

### యాదాద్రపవర్ ప్లాంట్ నల్లగొండ జిల్లాకే మణిహారం

### -విద్యుత్ రంగానికి తలమానికంగా చరిత్ర సృష్టిస్తుంది

### మంత్రులు తుమ్మల, ఉత్తమ్, పొన్నం

*మిర్యాలగూడ, డిసెంబర్ 6 ప్రభాతవార్త*



విద్యుత్ ఉత్పాదన రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మండలం వీర్లపాలెంవద్ద ఏర్పాటు చేసిన యాదాద్రిథర్మల్ ప్లాంట్ నల్లగొండ జిల్లాకే మణిహారం లాంటిదని మంత్రులు నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్‌లు అన్నారు. ఈనెల 7న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పవర్‌ప్లాంట్‌లోని మొదటి యూనిట్‌విద్యుత్ ఉత్పాధన పూర్తయిన సందర్భంగా ప్లాంట్‌ను జాతికి అంకితం చేసే ప్రక్రియలో భాగంగా పవర్‌ప్లాంట్‌ను సందర్శించే క్రమంలో అక్కడ ఏర్పాట్లను శుక్రవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) వారికి స్వాగతం ప్లాంట్‌ను కలియతిరిగియూనిట్ ప్రారంభోత్సవానికి అవసరమైన ఏర్పాట్లపై జెన్‌కో, వైటిపిఎస్ అధికారులతో మంత్రులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ 400 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యంతో నిర్మిస్తున్న యాదాద్రిథర్మల్ పవర్‌ప్లాంట్ ఐదు యూనిట్లతో విద్యుత్‌ను ఉత్పత్తి చేయనుందన్నారు.అందులో భాగంగానే మొదటి యూనిట్ని జాతికి అంకితం చేసి రెండో యూనిట్ విద్యుత్ ఉత్పిత్తిని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నీటి పారుదల, విద్యుత్ రంగంలో ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. ఇవే మన ప్రాంతాల్లో రాబోయే నాలుగేళ్లు కాంగ్రెస్ పాలన కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, రాష్ట్ర నాయకులు స్కైలాబ్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, గాజుల శ్రీనివాస్, నర్సింహ్మారెడ్డి పాల్గొన్నారు.

# అంబ్కేదర్‌కి ఘన నివాళులు..పట్టణంలో భారీ ర్యాలీ

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్‌అర్

*మిర్యాలగూడ, డిసెంబర్ 6 ప్రభాతవార్త*



బడుగు బలహీనవర్గాల అరాధ్య దైవం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్థంతి సందర్భంగావివిధ సంఘాల ప్రతినిధులు శుక్రవారం ఘన నివాళులర్పించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్)దళిత అంబేద్కర్ యువజన సంఘ ప్రతినిధులతో కిసి నివాళులర్పించారు. అనంతరం డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్‌తో కలిసి అంబేద్కర్‌విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 35వ వార్డు కౌన్సిలర్, మిర్యాలగూడదళిత సంఘం నాయకులు కొమ్ము శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుమాదిగ, పొదిల శ్రీనివాస్,దీరావత్ స్కైలాబ్‌నాయక్, కౌన్సిలర్ రవినాయక్,మాజీ ఎంపిటిసి బెజ్జం సాయి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు బసవయ్యగౌడ్,ఐఎన్‌టియుసిజిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య,పగిడి రామలింగయ్యయాదవ్, బొప్పని నగేష్,సురేష్, ప్రభాకర్, ఉబ్బపల్లి కాశయ్య తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బిఅర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు దైద శ్రీనివాస్ అధ్వర్యంలో, ఎస్సీ వెల్ఫేర్ ఉద్యోగుల సంఘం డాక్టర్ బిఅర్ అంబేద్కర్68వ వర్థంతిని పురస్కరించుకొని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి సాగర్‌రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు దైద సత్యం, మర్రి జోజి, డాక్టర్ మునీర్, మచ్చ ఏడుకొండలు,విహెచ్‌పిఎస్ రాష్ట్రనాయకులు అహ్మద్‌ఖాన్, డిఎస్‌పి నాయకులు తరి ఎల్లయ్య, వెంకటేష్‌మహారాజ్, దైద సైదులు, మిడతపల్లి క్రాంతి, ఉబ్బపల్లి శంకర్, నరేష్,అవినాష్, పవన్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా అంబేద్కర్ విగ్రహానికి బరపాటి వెంకటయ్య, రవీందర్, పుట్టల రవి, దైద జనార్ధన్, కారంపూడి నాగరత్నం, బంటు నాగయ్య,దైద శేఖర్, మాతంగా శేఖర్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా విహెచ్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అహ్మద్‌ఖాన్‌అధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ జాడి రాజు, ప్రదానకార్యదర్శి కొత్తపల్లి బాబురావు, గౌరవ అధ్యక్షులు చిన్నపంగ గోపయ్య, కోడిరెక్క చిన్న మట్టయ్య, పిడి ఎడ్విన్, జాతీయ నాయకులు ముండ్లగిరి కాంతయ్య, రాష్ట్ర నాయకులు బొప్పని నగేష్, బెజ్జం సాయి,ప్రేమ్‌కుమార్, పెరుమాళ్ల ఎలిషా, సామ కోటయ్య, తాళ్లపల్లి వినయ్, సామ కోటేష్, నాగటి జోసఫ్, నాగలి గిరి, ఏడుకొండలు పాల్గొన్నారు.

## రైతులు అందుబాటులో ఉన్న, ఎరువులు, విత్తనాలను వినియోగించుకోవాలి (పి ఏ సి ఎస్) చైర్మన్ రాములు యాదవ్

*:మాడుగులపల్లి డిసెంబర్ 6 ప్రభాత వార్త :*



ఉమ్మడి వేములపల్లి మండలంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) లో,అందుబాటులో ఉన్న ఎరువులు, విత్తనాలను, రైతులు వినియోగించుకోగలరని, వేములపల్లి, (పిఏసిఎస్) చైర్మన్ జడ రాములు యాదవ్ కోరారు,రైతులు తమ, తమ ఆధార్ కార్డు, భూమి పట్టాపాస్ బుక్ జీరాక్స్ లను వెంట తెచ్చుకొని,ఎరువులు, విత్తనాలను తీసుకోగలరని, ఎరువుల వివరాలు,, 1) యూ రియా రేటు 266/2)డిఏపి 1350/3)స్పిక్ 20:20:20 013,1160/4)ఐ పి ఎల్ 20:20:013, 1090/ 5)14:35:14 , 1700/6)ఫోటాష్ (ఎమ్ ఓ పి ) 1550/7) జిప్స్ మ్ 400/ గాను, విత్తనాలు 1)ఎమ్ టీ యు 1010(25 కిలోలు ) 995/2)కే ఎన్ ఎమ్ 118 (25 కిలోలు )995/ రూపాయలు ధర ఉన్నట్లు గాను, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని రైతులకు సూచించారు.

## విద్యాభివృద్దే అంబేద్కర్ కు నిజమైన ఘన నివాళి

*త్రిపురారం. ప్రభాతవార్త:*

సామాజిక అసమానతల తొలగింపుకు అంబేద్కర్ అందించిన రాజ్యాంగఫలాలను అందరూ అనుభవించడమే అంబేద్కర్ కు ఘన నివాళి అని తహసిల్దార్ గాజుల ప్రమీల అన్నారు. శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో.... భారతదేశ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వివిధ కుల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ యువజన నాయకులు మడుపు శ్రీనిఎస్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోడి యొక్క రాజేంద్ర అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో..... భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం మండల వైద్యాధికారి డాక్టర్ రమావత్ శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల నివాళులర్పం చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మాతంగి వెంకటయ్య, సిబ్బంది గోపాల్ రెడ్డి తదితరులున్నారు. అదేవిధంగా పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు అ న్ని గ్రామపంచాయతీలు, విద్యాసంస్థలలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు.




## హామీలు అమలు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

*మిర్యాలగూడ, డిసెంబర్ 6 ప్రభాతవార్త*



గత ప్రభుత్వం 2020 సెప్టెంబర్ 9న అసెంబ్లీలో విఅర్ఎలకు పేస్కేల్, వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించిన హామీలను అమలు చేయాలని విఅర్ఎల జేపిసి నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్షా మ్రెడ్డి(బిఎల్‌అర్)ని కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి విఅర్ఏ కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముద్దం నాగరాజు, వెంకన్న, జగపతిబాబు, జానీ, విజయలక్ష్మి, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

## క్రమబద్ధీకరించి ఆదుకోండి.

*త్రిపురారం. ప్రభాతవార్త:*

హనుమకొండ దీక్షా శిబిరంలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తరపున ప్రస్తుత ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేసి తమ సర్వీస్ ని క్రమబద్ధీకరించి మమ్మల్ని ఆదుకోవాలని సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగుల సంఘం ప్రభుత్వాన్ని కోరుతుంది. సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగుల రాష్ట్ర జేఏసీ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం స్థానిక మండల వనరుల కేంద్రంలో సమగ్ర శిక్ష ఆల్ వింగ్స్ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి రామావత్ రవి నాయక్ కు సమ్మె నోటీసు అందజేసినట్లు సంఘం మండల అధ్యక్షుడు అవి రెండ్ల రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 6, 7, 8 తేదీలలోతమ హక్కుల సాధన కొరకు శాంతియుత ప్రజాస్వామ్య పద్ధతిలో రిలే నిరాహార దీక్షలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. తమ న్యాయమైన సమస్యలపై ప్రభుత్వం స్పందించకుంటే 9వ తేదీ నుండి ఏ రోజైనా సమ్మెలోకి వెళ్లి దశలవారీగా ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. తమను క్రమబద్ధీకరించకున్నప్పటికీ పే స్కేలు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఉన్నత విద్యావంతులైన మేము ఆరా కొర వేతనంతో విద్యాశాఖలో ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే తమ సమస్య పరిష్కరిస్తామన్న హామీని అమలు చేయాలన్నారు. అనంతరం ఆల్ వింగ్స్ ఆధ్వర్యంలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, రాములు, బాలయ్య, సలీం,రాములు, జానీ పాషా, నాగ లీల, రాము, శ్రీనివాస్, అలివేలు తదితరులున్నారు.

## ఎమ్ ఈ ఓ కు,సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సమ్మె నోటీస్ అందచేత

*:మాడుగులపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త*

మాడుగుల పల్లి, మండల స్థానిక వనరుల కేంద్రం (ఎమ్ ఆర్ సి ) భవనం దగ్గర విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు రాష్ట్ర జేఏసీ కమిటీ పిలుపుమేరకు మండల విద్యాధికారి వెంకటమ్మ కు , రిలే సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది.ఇందులో భాగంగా రిలే నిరాహార దీక్ష మొదటి రోజు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అప్పటి ప్రతిపక్ష హోదాలో ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని, అది తక్షణం వీలుకాని పక్షంలో,వెంటనే పే స్కేల్ అమలు చేస్తామని, అప్పటి మా హనుమకొండ దీక్ష శిబిరానికి వచ్చి స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది. మరి ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్నప్పటికీ ఏ హామీ కూడా నెరవేరలేదని వెంటనే మాకు మీరు ఇచ్చిన హామీని నెరవేర్చాలని, దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతమాని తెలిపారు.



# సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

మోతె... డిసెంబరు6, ప్రభాతవార్త

...సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మోతె మండల కేంద్రము లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీఎం కప్ సన్నాహక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 7,8 తేదీల్లో గ్రామస్థాయిలో, 10 నుంచి 12 వరకు మండల స్థాయిలో, 16 నుంచి 21వరకు జిల్లా స్థాయిలో పోటీల నిర్వహణ ఉంటుందన్నారు. గ్రామ స్థాయి లో అథ్లెటిక్స్, పుట్ బాల్, వాలి బాల్, కబడ్డీ, ఖోఖో, యోగా క్రీడలలో 7,8 తేదీలలో క్రీడా కారులను ఎంపిక చేయడం జరుగుతుందని, మండల స్థాయిలో పోటీలు నిర్వహించి ఎంపికైన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు



సీఎం కప్ కు సంబంధించిన ఆన్లైన్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేయించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారికి కె.గోపాలరావు, అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల పీడీ లు, తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి

తుంగతుర్తి. డిసెంబర్ 6 . ప్రభాతవార్త



బడుగు బలహీనవర్గా ల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ సృష్టికర్త, న్యాయ కోవిదుడు, రాజ్యాంగం ద్వారా దేశానికి చేసిన సేవలు మరువలేని వని తుంగతుర్తి శాసనసభ్యుడు మందుల సామెల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంటరానితనం, అసమానతలు, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడని, కోట్ల మంది జీవితాల్లో వెలుగు నింపిన మహానుభావుడు అంబేద్కర్ అన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంబేద్కర్ ఆశయ సాధనలో ముందుకు సాగుతున్నారని, రాష్ట్రంతో పాటు ప్రజా సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండోస్ చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కొండగడుపుల ప్రశాంత్, పట్టణ అధ్యక్షుడు ఉప్పల రాంబాబు యాదవ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, నల్లు రామచంద్రారెడ్డి, దాసరి శ్రీను, కలకొట్ల మల్లేష్, మాచర్ల అనిల్, మంగళపల్లి నాగరాజు, ముత్యాల వెంకటేశ్వర్లు, గుండగాని సుధాకర్, యువజన సంఘం సభ్యులు రాంబాబు, మిట్టగడుపుల పురుషోత్తం, అశోక్, నరేష్, నవీన్, జలంధర్, కత్తుల నరేష్, మధు, వ్యాయామ ఉపాధ్యాయుడు అంబేద్కర్, మల్లెపాక రవీందర్, పాల్గొన్నారు.

## ఎరువుల షాపులు తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి.

తిరుమలగిరి డిసెంబర్ ప్రభాతవార్త.



జిల్లా వ్యవసాయ అధికారి శ్రీదర్ రెడ్డి తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎరువుల షాపులను శుక్రవారం నాడు తనిఖీ చేశారు ఎరువులను ఎమ్మార్పీ ధరలకు విక్రయించాలని ఆయన తెలిపారు అలాగే రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట తుంగతుర్తి ఏ డి ఏ బాలు తిరుమలగిరి మండల వ్యవసాయ అధికరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు.

తిరుమలగిరి డిసెంబర్ 6 ప్రభాతవార్త.



తిరుమలగిరిమండల కేంద్రం లోని తెలంగాణ చౌరస్తాలో ఘనంగా ,భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 68 వ వర్ధంతి సందర్భంగా మాల మహానాడు సూర్యాపేట జిల్లా కో కన్వీనర్ గంట యాకూబ్ తిరుమలగిరి తెలంగాణ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశం కోసం వారు చేసిన త్యాగాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో, తిరుమలగిరి మాల మహానాడు మండల అధ్యక్షులు గంట సందీప్, ఉపాధ్యక్షులు పెరుమళ్ళ జానీ, తిరుమలగిరి మున్సిపల్ అధ్యక్షులు గంట లక్ష్మణ్, తిరుమలగిరి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కందుకూరి విష్ణు, గడ్డి దిలీప్, భాస్కర్, నవీన్ కుమార్, దావీద్, జాన్ నరసయ్య, పగిడిమర్రి పురుషోత్తం, రంజిత్, జోసఫ్, ప్రకాష్, పిల్లి సందీప్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం

తుంగతుర్తి డిసెంబర్ 6. ప్రభాతవార్త

దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా ఉన్నాయని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో ప్రజా సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతి కళాజాత ఆధ్వర్యంలో నిర్వహించిన కళాజాత కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి ఆరు గ్యారెంటీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 500 కు గ్యాస్ సిలిండర్ రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు స్కిల్ యూనివర్సిటీ రెసిడెన్షియల్ స్కూలు రైతుకు రెండు లక్షల రుణమాఫీ 200 యూనిట్ల ఉచిత కరెంటు యువతకు ఉద్యోగాలు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్స్ స్వయం సహాయక సంఘాలకు నిధులు గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలు ఎన్నో రకాల అభివృద్ధి పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి పథకాలను వివరించారు ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళారూపాల ద్వారా సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై కళా ప్రదర్శనలు నిర్వహించారు నీ మేరకు మండల పరిధిలోని గొట్టిపర్తి. బాపని బావి తండా మానాపురం గ్రామాలలో కళాజాత నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో .గ్రామపంచాయతీ సెక్రటరీలు. శ్రీధర్. జ్యోతి . వెంకన్న . సాంస్కృతిక సారధి టీం లీడర్ ఈర్ల సైదులు. గద్దం ఉదయ్. వెన్నెల నాగరాజు. పాలకుర్తి శ్రీకాంత్. దప్పు శంకర్. పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. మద్దిరాల మంజుల. సిరిపాంగి రాధ. మల్లెపాక శిరీష . గ్రామపంచాయతీ సిబ్బంది మూడుగ్రామల ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



# సూర్యాపేట వార్త

## సమగ్ర శిక్షణ ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేయాలని నిరాహార దీక్ష

తిరుమలగిరి డిసెంబర్ 6 ప్రభాతవార్త.



సమగ్ర శిక్ష ఉద్యోగుల క్రమబద్ధీకరణ కోరుతూఎంటీఎస్ ఇవ్వాలని, ముఖ్యమంత్రి గత సం వత్సరం ప్రతిపక్షగా హోదాలో ఉండగా వరంగల్ మీటింగ్ లో చాయ్ తాగే లోపు మీ యొక్క సమస్యను పరిష్కరిస్తానని హామీని ఇచ్చారు. ఆ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ తెలంగాణ సమగ్ర శిక్ష జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు తిరుమలగిరి మండల సమగ్ర శిక్ష ఉద్యోగుల మండల వనరుల కేంద్రంలో నిరసన దీక్షలు చేపట్టారు ఈ యొక్క కార్యక్రమంలో సమగ్ర శిక్ష, మండల శాఖ ప్రధాన కార్యదర్శి పోరెల్ల వెంకన్న, మండల శాఖ మహిళా అధ్యక్షురాలు ఏ వాణి, కేజీబీవీ ఉపాధ్యాయునీలు కవిత, నాన్ టీచింగ్ సరిత యాదమ్మ ఏఎన్ఎం సంతోష, పి టి ఐ లు స్వప్న నజమున్నిసా, ఎంఆర్సి శ్యామ్ సిఆర్పి సోమేశ్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే.

తిరుమలగిరి డిసెంబర్ 6 ప్రభాతవార్త



తిరుమలగిరి మండల కేంద్రం లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ, వర్ధంతిని పురస్కరించుకొని అం బేద్కర్ విగ్రహ నికి పూలమాలవేసి నివాళ ులర్పి ంచిన తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు అనం తరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన ఆశయ సాధన కోసం మనమందరం కృషి చేయాలి అన్నారు ఈనాడు నేను ఎమ్మెల్యేగా ఉన్నానంటే అంబేద్కర్ చేసిన రాజ్యాంగంలోని అని తెలిపారు అలాంటి మహనీయుని వర్ధంతి వేడుకలకు హాజరు కావడం నా పూర్వజన్మ సుకృతం అని ఆయన అన్నారు ఇలాంటి మహనీయుల వర్ధంతిలు మరువకుండా చేయాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై నరేష్. మున్సిపాలిటీ అధ్యక్షుడు పేరాల వీరేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుకూరి లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

తుంగతుర్తి.డిసెంబర్ 6. ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మా త భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి మన దేశానికి అనువైన రాజ్యాంగాన్ని రచించారని తుంగతుర్తి మాజీ శాసన సభ్యుడు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి వేడుకను పురస్కరించుకొని శుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని మహనీయుని విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులతో కలిసి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ...భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందరి వాడిని ఆయన స్ఫూర్తితో రాష్ట్రంలో దళితుల సంపూర్ణ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం అందరికీ ఆదర్శనీయమన్నారు. సమాజంలో అణగారిన పేద వెనుకబడిన వర్గాలకు సామూహిక రక్షణ కల్పించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. చెరుకు పరమేష్, గోపగాని శ్రీనివాస్ గౌడ్, ఆకారపు భాస్కర్, బొంకూరు శ్యాంసుందర్, కొండగడుపుల వెంకటేష్, అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ

*తుర్కపల్లి డిసెంబర్ 6 (ప్రభాతవార్త)*

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో కొక్కొండ రాహుల్ గౌడ్ కన్నె స్వామి గృహంలో సీత నరసింహ గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, సుబ్రహ్మణ్య స్వామి పూజ, అమ్మవారి పూజ, అయ్యప్ప స్వామికి 18 రకాల అభిషేకాలు నిర్వహించి అనంతరం పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు .స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంతమంతా అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది . ఈ కార్యక్రమంలో గురు స్వాములు పత్తిపాటి హనుమంతరావు, తిప్పారం నాగేష్, ప్రత్తిపాటి ఆనంద్, పుట్ట ఆంజనేయులు, కట్కూరి రాజు , మడిగే వెంకటస్వామి,



ఉప్పు పెద్దిరాజు, పల్లె నరేష్, కూరెళ్ళ సందీప్, సాగర్ల పరమేష్ ,పాముల బాలకృష్ణ, వేముల మల్లేష్ ,లింగాల నరసింహ, సుంకి శివ, పో రెడ్డి శ్రీను, బాలకృష్ణ, రాసాల ఐలేష్, గంగరబోయిన కార్తీక్ ,వంగాల ఉదయ్, ఆదిమూలం రాజేష్, శ్రీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు

## మామూళ్ల మత్తులో జోగుతున్న ఎక్సైజ్ శాఖ

**. గ్రామాలలో ఏరులైపారుతున్న అక్రమ మద్యం**

**ప్రభుత్వ నిబంధనలు బేఖాతారు...దగ్గరుండి బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్న ఎక్సైజ్ అధికారులు**

*రాజపేట, డిసెంబర్ 6 (ప్రభాతవార్త)*

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ని ఆలేరు,రామన్నపేట ఎక్సైజ్ స్టేషన్ ల ఆధీనంలోని మండలాల్లో అక్రమ మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. యాదగిరిగుట్ట, ఆలేరు, తుర్కపల్లి, మోటకొండూరు, రాజాపేట మండలాలలోని అన్ని గ్రామాలలో బెల్టు షాపులకు దగ్గరుండి స్థానిక ఎక్సైజ్ అధికారులు మద్యం సరఫరా చేస్తున్నారు. ఐదు మండలాలలో ఒక్క బెల్ట్ షాపు కూడా లేదని అధికారులు చెప్పడం తో వారే నిబంధనలను పాతారేస్తున్నట్లు స్పష్టమవుతుంది. రోజులు గడుస్తున్న కొద్ది బెల్ట్ షాపుల సంఖ్య పెరగాలే కానీ తగ్గేదేలే అన్నట్లుగా ఎక్సైజ్ పోలీసులు వ్యవహారంతో స్పష్టమవుతుంది. బెల్ట్ షాపుల మధ్య పోటీ తత్వం పెంచుతూ మద్యం బాబులకు వైన్స్ ల నుండి గ్రామాలకు ,గ్రామాల నుండి గల్లీలోని బెల్ట్ షాపులకువద్దకు తీసుకొచ్చిన ఘనత ఎక్సైజ్ అధికారులకే దక్కుతుంది. బెల్ట్ షాపుల నిర్వాహణ వాటి నుండి వచ్చే ఇబ్బందులను, ప్రజల సమస్యలు, బాధలు, విన్నపాలు అటు పోలీసులు ఎక్సైజ్ అధికారులు గ్రామాలలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు స్పందించకపోగా బెల్ట్ షాపుల నిర్వాహకులకే పూర్తి వత్తాసు పలుకుతూ తమ పక్షపాతాన్ని చూపుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఆలేరు,రామన్నపేట ఎక్సైజ్ స్టేషన్ ల పరిధిలో మద్యం విక్రయాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులకు, బాధ్యులకు పట్టింపు లేనట్లుగా వ్యవహరించడం విడ్డూరంగా ఉంది. బెల్ట్ షాపుల నిర్వహణ అక్రమ మద్యం విక్రయాల వల్ల తమకు భారీ నష్టాలు జరగక ముందే అధికారులు బాధ్యతాయుతమైన ఎక్సైజ్ శాఖ వారు స్పందించాలని ప్రజల కోరుతున్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎంతటి పోరాటానికైనా సిద్ధం

**-ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్**

*యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త) :*




ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎంతటి పోరాటానికైనా సిద్ధమైన ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ పేర్కొన్నారు. శుక్రవారం యాదగిరిగుట్టలో ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జేఏసీటీవో) ఆధ్వర్యంలో సమావేశంలో ఆయన హాజరయ్యారు. ముందుగా జేఏసీటీవో చైర్మన్ సదానందం గౌడ్ మాట్లాడుతూ .. టీచర్ల సమస్యల పట్ల అపార అనుభవం కలిగిన, పోరాట పటిమ గల పూలరవీందర్‌ను మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం పూల రవీందర్ మాట్లాడుతూ .. సీపీఎస్ రద్దు కొరకు ఉద్యమిస్తానని, కేజీబీవీ, ఎస్ఎస్ఏ, ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సీఆర్‌టీలకు కనీస వేతన స్కేల్ వర్తింప చేయాలని, 101 పద్దు ద్వారా మోడల్ స్కూల్స్, ఉపాధ్యాయులకు వేతనాలు అందించాలని, కార్పొరేట్ వైద్య సేవలతో కూడిన హెల్త్ కార్డులు, ఉద్యోగులకు అందించాలని, మిగిలిన పండిత, పీఈటీల అప్‌గ్రేడేషన్ పూర్తి చేయాలని, గిరిజన సంక్షేమ శాఖలో కూడా పండిట్, పీఈటీ పోస్టులను కూడా అప్‌గ్రేడ్ చేయాలని, సత్వరమే సర్వీసు రూల్స్ రూపొందించి నిలిచిపోయిన పదోన్నతి ఛానెల్ డిప్యూటీ ఈవో, ఎంఈవో, డైట్ లెక్చరర్స్ మరియు జూనియర్ లెక్చరర్ల ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, గురుకుల పాఠశాలల పనివేళలను 9 గంటల నుంచి ప్రారంభమయ్యేటట్లు ఉత్తర్వులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు కే.కృష్ణుడు, ఎం.డీ.అబ్దులాలన, జీ.హేమచంద్రుడు, దానయ్య, ఎం.రాధాకృష్ణ, పీ.పార్థసారథి, సచ్చిదానందరెడ్డి, సంఘి రమేష్, బీ.నాగేష్‌యాదవ్, చంద్రశేఖర్, బ్రిజేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా గ్యార సందీప్ గెలుపు

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఎన్నికలు గత మూడు నెలల క్రితం ఆన్లైన్ పద్ధతి ద్వారా నిర్వహించడం జరిగింది, ఈ పోటీలో నిన్న వెలువడిన ఫలితాల్లో పోచంపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా గ్యార సందీప్ 1372 ఓట్లతో గెలుపొందడం జరిగింది, తన గెలుపు సహకరించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, టౌన్ అధ్యక్షులు భారత లవ కుమార్, కొట్టం కరుణాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులకు, మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## రాజ్యాంగ స్ఫూర్తి తో అభివృద్ధి సాధించాలి

*మోతె .. డిసెంబర్ 6 ప్రభాతవార్త.*

.రాజ్యాంగ స్ఫూర్తి తో ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలని ఎంపీడీవో ఆంజనేయులు, స్థానిక ఎస్సై యాదవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లో పల్లెల పరివర్తన సొసైటీ చైర్మన్ లక్ష్మణ్ పల్లెల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 68 వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు .అనంతరం వారు మాట్లాడుతూ దేశం కోసం దేశ ప్రజల కోసం అహర్నిశలు శ్రమించి రాజ్యాంగాన్ని రచించి ప్రతి ఒక్కరి కి విద్యా ,వైద్య ,ఆరోగ్య,ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యాన్ని అందించటం జరిగిందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను దుర్వినియోగం చేయవద్దని కోరారు. అనంతరం అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పరివర్తన సొసైటీ గౌరవ అధ్యక్షులు పల్లెల రాము, జిల్లా ఏ ఐ డబ్ల్యూ ఈ సి చైర్మన్ డి చిరంజీవి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గద్దం రామ్ రెడ్డి, బొక్క ఉపేందర్ రెడ్డి , మాజీ ఉప సర్పంచ్ డి రాములు, గ్రామ పంచాయితీ కార్యదర్శి బక్కయ్య, ఎల్ యన్ రాజు ,బొడ్డు సాలయ్య, నర్సయ్య, డి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు




## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

*ఆలేరు ,డిసెంబర్ 6 (ప్రభాతవార్త)*

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే చిన్న చిన్న రాష్ట్రాల ఏర్పాటు పాలన బాగుపడిందని అన్నారు .ప్రజలు ఆర్థికంగా సామాజికంగా బాగుపడతారని భావితరాలకి ఓ బాట చూపించినట్లు తెలిపారు. రాజ్యాంగంలో చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు వెసులుబాటు కల్పించాలని అన్నారు. పట్టణ మాజీ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ బేతి రాములు, సీనియర్ నాయకులు చింతకింది మురళి, ఆడేపు బాలస్వామి ,ముర్తల రమణారెడ్డి, పాశికంటి శ్రీనివాస్ ,పత్తి వెంకటేష్, సరాబు సంతోష్ ,దయ్యాల సంపత్, బెదరకోట దుర్గేష్, ఆలేటి అజయ్ ,ఎలగందుల వెంకటేష్, ఎండి ఫయాజ్ ,కోనాపురం నాగరాజు, ఎండీ గోరిమియ్య, అరిగె చంద్రశేఖర్ ,ఎలుగల నరేష్, చింతపండు సుదర్శన్, పాల్గొన్నారు

## పట్టాలు ఇచ్చారు స్థలం మరిచారు

*..ఆలేరు డిసెంబర్ 6 (ప్రభాతవార్త)*



ఆలేరు మండలం బహదూర్ పేట గ్రామం లో గత ప్రభుత్వంలో సర్వేనెంబర్ 71, 75 లోని భూములలో 60 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసి లేవట్ చెశారు కానీ లబ్ధిదారులకు స్థలం ( కబ్జా) చూపించడం లేదు అని శుక్రవారం ఆలేరు తహసీల్దార్ ఆంజిరెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ. గ్రామంలో ని చూపించిన సర్వే నెంబర్ లో పిచ్చి మొక్కలు, కంపచెట్లు భారీ ఎత్తున పెరగడంతో స్థలం ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి ఉందని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారని . ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో పి ఏ సి ఎస్ డైరెక్టర్ కుళ్ల సిద్దులు, మాజీ డైరెక్టర్ కుండె సంపత్, బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు పల్లె మహేష్, ఇక్కిరి శ్రీనివాస్, రాయపురం శేఖర్, సంగి నాగరాజు,అంకిరెడ్డి కృష్ణ, కోరుటూరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడలకు మాసాయిపేట పాఠశాల విద్యార్థులు ఎంపిక -అభినందించిన ఉపాధ్యాయులు

*యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త) :*



ఉమ్మడి నల్గొండ జిల్లా 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ లో నిర్వహించిన 17 సంవత్సరాల లోపు విభాగంలో క్రికెట్ ఆట యందు సెలెక్షన్స్, పోటీలు నిర్వహించడం జరిగింది.ఇందులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాసాయిపేట విద్యార్థులు కోల సాయి కృష్ణ, బోదాస్ గణేష్ పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. రంగారెడ్డి జిల్లాలో జరుగు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నారు. ఇరువురు విద్యార్థులు ఆల్ రౌండ్ ప్రతిభ కనబరిచి ఎంపికైనందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎం. మల్లికార్జున్ గారు, వ్యాయామ ఉపాధ్యాయులు టి. చంద్రశేఖర్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా మెరుగైన ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.




# అంబేద్కర్ గొప్ప రాజనీతిజ్ఞుడు, దార్శనీకుడు

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 6 ప్రభాతవార్త*

అంబేద్కర్ గొప్ప రాజనీతిజ్ఞుడు, దార్శనీకుడని సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా హుజూర్‌నగర్ పట్టణంలో సిపిఎం కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా ్లడుతూ బి.ఆర్.ఆంబేద్క ర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తిగా భారతదేశ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించారన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్ యులు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సే న్, నాయకులు తుమ్మకొమ్మ యోనా, రేపాకుల మురళి, పాశం వెంకటనారాయణ, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, తురక వీరయ్య, శీలం వెంకన్న,



సూరేపల్లి ఝానీ్స, దుగ్గి వేణు తదితరులు పాల్గొన్నారు. తిలక్‌నగర్‌లో ..... హుజూర్‌నగర్ పట్టణంలోని తిలక్‌నగర్‌లో అంబేద్కర్ అసోసియేషన్ కమిటి అధ్యక్షుడు కోలపూడి యోహాన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుడితొట్టి ఇర్మియ, మామిడి ఇమ్మానియేల్, ఏసురత్నం, డేవిడ్, లచ్చుమళ్ల నాగేశ్వరరావు, ఏసు, కాంతయ్య, రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్ట్

*నేరేడుచర్ల డిసెంబర్ 6 ప్రభాతవార్త*

బి ఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కె టీఆర్ పిలుపు మేరకు హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ 125 అడుగుల విగ్రహ ప్రాంగణానికి వెళ్లి నివాళులు అర్పించడానికి వెళ్తున్న బిఆర్ఎస్ నాయకులను శుక్రవారం నేరడుచర్లలో పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు, అరెస్టు అయిన వారిలో బిఆర్ఎస్ నియ ోజకవర్గ నాయకులు రాపోలు నవీన్, పల్లెపంగ నాగరాజు, ఇంజవ ఝారి రాజేష్, నందిపాటి గురవయ్య, నవీన్ లు ఉన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతియుతంగా అం బేద్కర్ విగ్రహానికి వెళుతున్న తమని అరెస్టు చేయడం అక్రమమని, అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని పేర్కొన్నారు,



# ఘనంగా శ్రీనివాస్ రెడ్డి వర్ధంతి

*నేరేడుచర్లడిసెంబర్6 ప్రభాతవార్త*




నేరేడుచర్ల సిపిఎం పార్టీ మాజీ టౌన్ కమిటీ సభ్యుడు కామ్రేడ్ దొండపాటి శ్రీనివాస్ రెడ్డి ప్రథమ వర్ధంతిని స్థానిక సిపిఎం కార్యాలయం అరిబండి భవన్ లో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు చదువుసిపిఎం పట్టణ కార్యదర్శి కొదమ గుండ్ల నగేష్ సిపిఎం పట్టణ నాయకులు నీలా రామ్మూర్తి కుంకు తిరుపతయ్య కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు కొండపల్లి వరలక్ష్మి మొగిలిచర్ల రుద్రమ్మ ఎస్ కే హఫీస్ సట్టు శ్రీను గుర్రం ఏసు కోదాటి సైదులు దోరేపల్లి వెంకటేశ్వర్లు శ్రీను తదితరులు పాల్గొన్నారు

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడే ప్రాంతాలు

*నేరేడుచర్ల డిసెంబర్ 6 ప్రభాతవార్త*

విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా మండలంలో ఈనెల 7న శనివారం పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్ ఏ ఈ పందిరి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కేవీ సబ్ స్టేషన్ తెలగరామయ్య గూడెం నుండి 33/11 కె.వి సబ్ స్టేషన్ ముకుందాపురం వరకు న్యూ 33 కె.వి లైన్ పనులు జరుగుతున్నందున మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం 5 గంటల వరకు 11 కె.వి సోమారం ఫీడర్ మరియు 11 కేవీ కల్లూరు ఫీడర్ పరిధిలో విద్యుత్ అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు

# కబడ్డీ టోర్నమెంట్ కు మండల వాసి నాగజ్యోతి ఎంపిక

*చింతలపాలెం ( ప్రభాత వార్త) డిసెంబర్ 6:*

హైద్రాబాద్ ఎల్బీ స్టేడియంలో ఈ నెల 7 వ తేదీ నుండి 10 వ తారీకు వరకు జరుగనున్న 71వ రాష్ట్రస్థాయి సీనియర్ మహిళల కబడ్డీ టోర్నమెంట్ కు మండల కేంద్రం చెందిన జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారుని పరిమి నాగజ్యోతి ఎంపికయ్యారు.. ఈ సందర్భంగా జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మోర్తాల నాగిరెడ్డి ఆమెను అభినం దించి, రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్ కు నాగ జ్యోతి ఎంపిక అయినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.



# గెజిటెడ్ ఉద్యోగం సాధించిన గిరిజన యువతి శాంతి

*నేరేడుచర్ల, డిసెంబర్ 6*

8 కష్టపడి ఇష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చునినేరేడుచర్ల మండలం పులగంబండ తండ గ్రామ పంచాయతీ పరిధిలోని జగనాతండాకు చెందిన అంగోత్ శాంతి నిం ూపించింది, గిరిజన కుటుంబానికి చెంది నఅంగోతు రవీందర్ నాయక్, అంబాలి దంపతులు కుమార్తె అంగోతు శాంతి చిన్న తనం నుంచి కూడా కష్టపడి చదివి ఉత్తమ మార్కులు సాధించేది. 5వ తరగతి వరకు నేరేడుచర్ల పట్టణంలోని క్రాంతిస్కూల్ లో పదవ తరగతి వరకు తర్వాత విద్యను తుంగతుర్తి గురుకుల పాఠశాలలో పూర్తి చేసి ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్ డీ పూర్తి చేసింది, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాల భర్తీ కోసం విడుదల చేసిన నోటిఫికేషన్ లనుసద్వినియోగం చేసుకోని కష్టపడి చదవి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించింది. గతంలో గురుకుల జేయల్ పరీక్షా ఫలితాల్లో స్టేట్ 26వ ర్యాంకు, పీజీటీలో 30వ ర్యాంకుతో పాటు టి.జి.టి కూడా సాధించింది. గత రెండు రోజుల క్రితం టీఎస్ పీఎస్ సి విడుదల చేసిన ఫలితాల్లో మల్టిజోన్ జనరల్ లో జూనియర్ లెక్షరర్ (గిజిటెడ్) పోస్టును సాధించింది. ప్రస్తుతం మల్లేపల్లి బీసీ గురుకుల పాఠశాలలో ఉద్యోగ విధులు నిర్వహిస్తుంది. కష్టపడి చదివితే చాలు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అంత కష్టం కాదని గతంలో వచ్చిన ఉద్యోగాలకు రిజైన్ చేసి నూతనంగా వచ్చిన జూనియర్ లెక్షరర్ ఉద్యోగంను ఎంపిక చేసుకుంటున్నట్లు శాంతి తెలిపింది. గెజిటడ్ ఉద్యోగం సాధించిన గిరిజన యువతి శాంతిని పలువురు అభినందించారు.



# జ్ఞాపకశక్తి పెంపొందించే విధంగా మ్యాజిక్ షో ప్రదర్శ

*నేరేడుచర్ల డిసెంబర్ 6 ప్రభాతవార్త*

నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారంఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ శిక్షకులు మెజీషియన్ శ్రీకాంత్ ప్రదర్శించిన మ్యాజిక్ షో విద్యార్థులలో జ్ఞాపక శక్తి పెంపొందించే విధంగా ప్రదర్శించారు, ఈ సందర్భంగాఇంపాక్ట్ ట్రైనర్ బాలసురక్ష వాలంటీర్ వీరవల్లి శ్రీలత మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం విలువలతో కూడినవిద్య పెంపొందేలా ఇంద్రజాల ప్రదర్శన ద్వారా తరగతులు అందిస్తున్నామని తెలిపారు, ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు ఉపాధ్యాయులు రషీద్ ఖాన్ జానకి రాములు వెంకటేశ్వరరావు నరసింహారావు మాధవి నాగమణి వెంకటేశ్వర్లు భానుమతి వెంకటరెడ్డి యాదగిరి బాలు శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసరావు లాల్ సాహెబ్ విజయలక్ష్మి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



# లెప్రసీ గురించి ఇంటింటి సర్వేలో ప్రజలంతా సహకరించాలి

*మేళ్లచెరువు డిసెంబర్ 6 ప్రభాతవార్త*



మండలంలోని 14 గ్రామ పం చాయితీల పరిధిలోగల అన్ని గ్రామాల్లో లెప్రసీ గురించి నిర వ్రహిస్తున్న ఇంటింటి సర్వే కార్య క్రమాన్ని శు క్రవారం మండల వైద్యా ధికారిడాక్టర్ సీతామహాలక్ష్మి పరిశీ లించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి మాట్లాడుతూ లెప్రసీ (కుష్టు వ్యాధి) పూర్తి స్థాయి సంపూర్ణ నిర్మూలన కోసం మండలంలోని అన్ని గ్రామాల్లో వైద్యశాఖ ఆధ్వర్యంలో 24 మంది ఏఎన్ఎంలు, 69 మంది ఆశ కార్యకర్తలు మొత్తం మీద 93 మంది వైద్య సిబ్బంది ప్రతిరోజు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని అన్నారు. మండల ప్రజలంతా సహకరించాలని కోరారు. చిన్న పిల్లల వద్ద నుంచి వృద్ధుల వరకు శరీరంపై ఎలాంటి మచ్చలు ఉన్నా అరమరికలు, దాపరికం లేకుండా వైద్య సిబ్బందికి చూపించాలని తెలిపారు. ముఖ్యంగా రాగి రంగు మచ్చలున్నవారు తప్పనిసరిగా చూపించాలని కోరారు. లెప్రసీ ఉ న్న వారిని ఈ సర్వే ద్వారా గుర్తించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేసి లెప్రసీ వ్యాధిని నిర్మూలిస్తామని తెలిపారు. ఈ సర్వేలో డా క్టర్ అశోక్‌కుమార్, సిహెచ్‌వో వినోద్‌కుమార్, సూపర్‌వైజర్ రాజకుమార్, 93 మంది వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు

*మేళ్లచెరువు డిసెంబర్ 6 ప్రభాతవార్త*



స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వె ంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవిజయ గణపతి ఆలయంలో కార్తీక శుక్రవారం సామూహిక సహస్ర నామ కుంకుమార్ ్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. దేవాదాయశాఖ ఆదేశం మేరకు ప్రజా పాలన విజయోత్స వాల కార్యక్రమాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని, మనదేశంలోని ప్రజలంతా మంచి ఆరోగ్యంతో, సుఖ సంతోషా లతో జీవించాలని, గ్రామ స్థాయి నుంచి రాష్ట్రం, దేశ స్థాయి వరకు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కొం కపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్య లు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచారు ్యలు, చెట్లూరి వాసుదేవాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, బొర్రా రాజగోపాలం, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్యతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థుల క్షేత్ర స్థాయి పర్యటన

## - ప్రభుత్వ ఆస్పత్రి, గ్రంధాలయాన్ని సందర్శించిన విద్యార్థులు

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 6 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయ బృందంతో కలిసి శు క్రవారం స్థానిక శాఖ గ్రంధాలయం, ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని సందర్శించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. గ్రంధాలయంలో ఉన్న వివిధ రకాల పుస్తకాలు, రచయితల పేర్లు, వాటి ప్రాముఖ్యత తెలుసుకున్నారు అలాగే ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్వహించే వైద్య సేవలు, రక్త పరీక్షలు, ఎక్ ్స రే, మందుల పంపిణీని అడిగి తెలుసుకున్నారు. హెచ్‌ఎం పోటుజయవాణిదేవి, ఉపాధ్యాయులు మాతంగి ప్రభాకర్‌రావు, శ్రీదేవి, జనార్ధన్‌రెడ్డి, అన్వేష్, అరుణరాణి, తాతరాజు శ్రీనివాస్ తదితరులు పాలొ ్గన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



<u>చౌటుప్పల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త</u>

అంబేద్కర్ కలలుగన్న సమాజాన్ని స్థాపించాలన్న లక్ష్యంతో ప్రతి ఒక్కరు పాటుపడాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డా॥బిఆర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకల సందర్భంగా శుక్రవారం లింగోజిగూడెం స్టేజి వద్ద అంబేద్కర్ విగ్రహానికి బిజెపి మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలీానవర్గాలు, దళిత, గిరిజనులు, మైనార్టీల సంక్షేమం కోసం బిజెపి సర్కార్ పాటుపడుతుందన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని దళితులు సద్వినియోగపర్చుకుని అన్ని రంగాల్లో ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం, రామనగోని శంకర్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేశం, పాలకుర్ల జంగయ్యగౌడ్, దాసోజు బిక్షమాచారి, కైరంకొండ అశోక్, శ్రీశైలం, బోయ సంజీవ, కడారి ఐలయ్య, లగ్గోని పాండు, పబ్బు వంశీ, ఊదరి రంగయ్య, పర్నె శ్రీనివాస్‌రెడ్డి, ఇటికాల దామోదర్‌రెడ్డి, బాతరాజు లింగస్వామి, బాతరాజు శంకర్, పర్నె అంజిరెడ్డి తదితరులున్నారు. అదే విధంగా అంబేద్కర్ భవన్‌లో జరిగిన వర్ధంతి వేడుకల్లో బోయ రామచంద్రం, బోయ లింగస్వామి, చింతల సియిలు, ఊదరి వెంకటేష్ మహాజన్, బోయ ఇందిర సంజీవ, ఊదరి నర్సింహా, ఎర్ర శంకర్, కట్టెల లింగస్వామి, ఆరుట్ల లింగస్వామి, బర్రె సుధాకర్ తదితరులున్నారు. రాజీవ్ స్మారక భవన్‌లో కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి వేడుకల్లో బ్లాక్, మండల, మున్సిపల్ కమిటీ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, ఎంఎ.ఖయ్యూం, నల్ల నర్సింహా, ఊదరి అచ్చయ్య, నర్సింహా, శ్రీనివాస్, భార్గవ్, పెద్దగోని రమేష్‌గౌడ్, చంద్రయ్య, శ్రీనివాస్, చరణ్, శ్రీనివాస్, లింగస్వామి తదితరులున్నారు.




## అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం

<u>చౌటుప్పల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త</u>



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బాలగోని మల్లేశంగౌడ్-వరమ్మల కుమారుడు సాయి శివగౌడ్, కుమార్తె శివానిలు దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, తూర్పాటి శంకర్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, దేప అనిల్, సుక్క సుదర్శన్, తిరందాసు జగన్నాథం, కుంటల శశికాంత్, పెద్దగోని రమేష్‌గౌడ్, గుత్తికొండ సుదీర్, బొడ్డు శ్రీను, కడారి నర్సింహా, కాంశెట్టి మణి, గోశిక రాజేందర్, బోరెం రాజశేఖర్‌రెడ్డి, బొడ్డు రాజేందర్‌రెడ్డి, మాదని సంపత్, శ్రీను, నరసింహా, అనిల్‌కుమార్, తూర్పాటి వెంకటేశం, బోరెం దయాకర్‌రెడ్డి, పందుల రాజేష్‌గౌడ్, స్వామి, కొండూరు సత్తయ్య, ఎరుకలి శ్రీకాంత్, స్వామిదాస్ తదితరులున్నారు.

## అవాంఛనీయ సంఘటనలు చోటివ్వొద్దన్నదే పోలీసుల లక్ష్యం

<u>చౌటుప్పల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త</u>



చౌటుప్పల్‌లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ప్రతే ్యక బందోబస్తు చర్యలు తీసుకుంటున్నామని చౌటప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ తెలిపారు. చౌటుప్పల్ సివిల్ పోలీసులు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ ్బందితో కలిసి రూట్ మార్చ్ ప్రొగ్రాం ర్యాలీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నుంచి వలిగొండ క్రాస్ రోడ్డు, అటు నుంచి తంగడపల్లి చౌరస్తా, బస్టాండ్ మీదుగా చిన్నకొండూరు చౌరస్తా, శివాజీనగర్‌లో లాంగ్ మార్చ్ నిర్వహించిన పిదప బిసి కాలనీ మీదుగా పోలీస్ స్టేషన్ వరకు రాపిడ్ యాక్షన్ ఫోర్స్ 30, సివిల్ పోలీసులు 20 మందితో రూల్ మార్చ్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. రాబోయే కాలంలో ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార ్యక్రమంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఇంచార్జీ వినోద్, ఎస్ఐ యాదగిరి తదితరులున్నారు.

## చౌటుప్పల్‌లో వడ్ల కొనుగోళ్ల అవినీతిపై ఆర్డిఓకు బిజెపి నేతల ఫిర్యాదు

<u>చౌటుప్పల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త</u>



చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోళ్ల విషయంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని రైతుకలు న్యాయం చేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బిజెపి మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డిఓకు వడ్ల కొనుగోళ్ల విషయంలో జరుగుతున్న అక్రమాలపై వినతిపత్రం అందజేశారు. మార్కెట్ యార్డులో చిన్నకొండూరుకు చెందిన చింతపల్లి పుల్లారెడ్డి రైతుకు చెందిన ధాన్యంను కొనుగోలు చేయకుండా 35 రోజుల పాటు ఇబ్బ ందులకు గురి చేశారని, ఇటీవల రాజ్యసభ సభ్యులు డా॥లక్ష్మణ్ వచ్చిన సందర్భంగా సదరు రైతు జరిగిన అన్యాయాన్ని ఎంపీకి వివరించారన్నారు. వెంటనే ఎంపీ సమక్షంలో తేమ శాతం తీసిన అధికారులు 15.2గా గుర్తించారు. తేమ సక్రమంగా ఉన్నా ఎందుకు కొనుగోలు చేయలేదని నిలదీయడంతో వెంటనే కాంటా వేయాలని ఆదేశించి కాంటా చేయించారన్నారు. కాంటా వేసిన సమయంలో 888 బస్తాలుగా నమోదు చేశారని, పోచంపల్లి మిల్లుకు పోయిన తర్వాత సదరు రైతును భయభ్రాంతులకు గురి చేసి 797 బస్తాలుగా లెక్క కట్టి బిల్లు ఇవ్వడం ఏమిటని ఆయన ఆర్డిఓను ప్రశ్నించారు. ఈ విషయంపై జరిగిన వ్యత్యాసాలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి రైతులకు న్యాయం చేయానలి కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ, మండల అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేశం, సీనియర్ నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, దూడల భిక్షం తదితరులున్నారు.

## కొనసాగుతున్న అయ్యప్ప భక్తులకు అన్నదానం

<u>చౌటుప్పల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త</u>

చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా శుక్రవారం జమల్పూర్ ఉదయ్‌కిరణ్-అర్చనల దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. దీక్ష సన్నిదానంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు తోర్పునూరి నర్సింహా, సన్నిదాన గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, చెవగోని మహేష్‌గౌడ్, ఉప్పునూతల నర్సింహా, ఐతరాజు శ్రీనివాస్, కల్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, పోల్దాస్ రాజు, మారగోని గణేష్, చెరుకు రాముగౌడ్, ఉషాగుల శ్రీశైలంగౌడ్, పబ్బు శ్రీకాంత్‌గౌడ్, మేకల అనిల్, మలిగె రవి, మీసాల శ్రీకాంత్, జగన్, చెరుకు రాకేష్, మార్గం శేఖర్, అప్పిడి శేఖర్‌రెడ్డి, శివ, చెవ్వగోని శ్రావణ్, శ్రీకాంత్, గుండు రాజు, చింతకింది గణేష్ బోసు, గంట నరేందర్, కొండ శశి, మహేందర్ తదితరులున్నారు.

## కెనరా బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

<u>చౌటుప్పల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త</u>

చౌటుప్పల్‌లో కెనరా బ్యాంకు సేవలను వినియోగదారులు, వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. శుక్రవారం కెనరా బ్యాంకు బ్రాంచ్‌ను ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంకు రీజనల్ మేనేజర్ ఎన్.శాంతికుమార్ బ్యాంకు సేవలను వివరించారు. వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ కె.శివరామకృష్ణ, డివిజనల్ మేనేజర్లు సంజీవకుమార్, ఎ.శింద్ర, రాఘవేంద్ర, బ్రాంచ్ మేనేజర్ సిబ్బంది తదితరులున్నారు.



## ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు

<u>సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త</u>



సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలో డా॥బిఆర్.అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షులు కట్ట గాలిబ్ రోషన్ ఆధ్వర్యంలో పలువురు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన చేసిన సేవలను ఈ సంరద్భంగా ప్రస్తుతించి ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ధరణి సాయిలు, గౌరవ అధ్యక్షులు గుండమల్ల మల్లేశం, కోశాధికారి గుండమల్ల రమేష్, యువజన సంఘం అధ్యక్షులు గుండమల్ల సతీస్‌కుమార్, బల్లెం రామస్వామి, మందుగుల బాలక్రిష్ణ, మహేశ్వరం సా ్వమి, కట్ట కృష్ణ, ఈసం కిషన్, మహేశ్వరం విగ్నేశ్వర్, కట్ట బౌరేష్, గుండమల్ల కృష్ణ, ఈసం సైదులు, మందుగుల సాయి కిరణ్, గాలయ్య తదితరులున్నారు.

## వ్యక్తిపై దాడి కేసు నమోదు

<u>గరిడేపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త</u>

:మండల పరిధిలోని తాళ్ల మల్కాపురం గ్రామానికి చెందిన ఒక వ్యక్తిపై గుర్తుతెలియని కొంతమంది వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాళ్ల మల్కాపురం గ్రామానికి చెందిన అనంతు గురవయ్య అనే వ్యక్తి తన పొలం వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా పాత కక్షలు మనసులో పెట్టుకుని అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఇనుపరాట్లతో కొట్టడంతో గురవయ్యకు తీవ్ర గాయాలయ్యాయని ఈ సంఘటనపై గురవయ్య భార్య అనంత గీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గరిడేపల్లి ఎస్సై చలిగంటి నరేష్ తెలిపారు

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా మహేష్ యాదవ్

<u>వేములపల్లి డిసెంబర్ 6 (తెలుగు ప్రభ):</u>

వేములపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుగా చల్లా మహేష్ యాదవ్ ఎన్నికయ్యారు. ఇటీవల వెలువడిన యువజన కాంగ్రెస్ ఎన్నికల ఫలితాల్లో ఆయన గెలుపొందారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ... తన విజయానికి తోడ్పడిన నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ నాయక్, మిర్యాలగూడ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజారుద్దీన్, వేములపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపు వెనుక నాయకుల సహకారం కార్యకర్తల త్యాగాలను కొనియాడారు. యువత సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. పలువురు మహేష్ యాదవ్ కు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

# ఆరోగ్యానికి నోడల్ సెంటర్ గా ఎయిమ్స్:

***బీబీనగర్ డిసెంబర్ 6, ప్రభాతవార్త:***

బీబీనగర్ ఎయిమ్స్ ఆరోగ్యానికి ఒక నోడల్ సెంటర్ గా నిలబడుతుందని ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ వికాస్ భాటియా తోపాటు పలువురు వక్తలు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా పివి నగర్ మండలంలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో వన్ హెల్త్ డే, డిపార్ట్మెంట్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని స్క్రబ్ టైఫస్, లిఫ్టోస్పిరోసిస్ పై శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. నెహ్రూ జూలాజికల్ పార్క్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ ఎస్ హీరేమఠ్, నేషనల్ మీట్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ బి బార్బుద్దే ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనేక అంశాలను ప్రయోగశాల నిర్ధారణ నుండి చికిత్స వరకు స్క్రబ్ టైఫస్, లెఫ్టోస్పిరోసిస్ వ్యాధుల అభివృద్ధి చెందుతున్న ధోరణులపై వాతావరణ మార్పుల ప్రభావాన్ని చర్చించారు. హైదరాబాద్‌లోని సనత్‌నగర్‌లోని ఇఎస్ఐసి మెడికల్ కాలేజీలో మైక్రోబయాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ మనీషా ఎస్ మానే, హైదరాబాద్‌లోని కామినేని అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో మైక్రోబయాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ వేము లక్ష్మి ముఖ్య వక్తలు కాగా స్పీకర్లు డా. ఉమా బాల, మైక్రోబయాలజీ, నిమ్స్, డాక్టర్. జ్యోతి లక్ష్మి. తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి పలువురు ప్రతినిధులు హాజరయ్యారు, ఇది హాజరైన ప్రతి ఒక్కరికీ సుసంపన్నమైన అనుభవంగా నిరూపించబడింది. ఎయిమ్స్ నుండి ఆర్గనైజింగ్ ఫ్యాకల్టీలో మైక్రోబయాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్ నారంగ్, డాక్టర్ లక్ష్మీ జ్యోతి, డాక్టర్ రుద్రేష్, డాక్టర్ షీరిన్ షాలం, డాక్టర్ ఆర్ శ్యామల, డాక్టర్ సునీల్ చవాన్, డాక్టర్ రాజా ఎస్ మరియు డాక్టర్ రాహుల్ గార్గ్ తదితరులు ఉన్నారు.



# మృతి చెందిన మోనిక కుటుంబానికి న్యాయం చేయాలని ధర్నా

***భువనగిరి రూరల్ డిసెంబరు 6 ప్రభాతవార్త :***

మండల పరిధిలోని చందుపట్ల గ్రామానికి చెందిన మల్లెల మోనిక (29) గురువారం భర్త తో పాటు కుటుంబ సభ్యుల వేధింపులు భరించలేక మనస్థాప చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కు వేసుకొని మృతి చెందడంతో మోనిక కుటుంబానికి న్యాయం చేయాలని శుక్రవారం తల్లిదండ్రులుతో పాటు గ్రామస్తులు భువనగిరి పట్టణంలోని రాజీవ్ గాంధీ ప్రధాన రహదారి పై పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడంతో ఐదు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో భువనగిరి డిసిపి ఎం.రాజేష్ చంద్ర జోక్యం కల్పించుకొని తమ కుటుంబానికి న్యాయం చేస్తామని బాధితులకు సర్దిచెప్పి గొడవను విరమింప చేశారు. మృతురాలకి కుమార్తె అద్వా 6 కుమారుడు సెర్యాన్ 4 సంవత్సరాలు ఉన్నట్లు గత కొన్ని రోజులుగా భర్త, కుటుంబ సభ్యులు తరచుగా హింసించి వేధించేవారని తమ కుమార్తె తెలిపి నట్లు తల్లిదండ్రులు తెలిపారు. బాధితురాలు తండ్రి సుబ్బురు చంద్రమోళి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు రూరల్ ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి ఎం రాజేష్ చంద్ర, ఏసిపి,రవి కిరణ్ రెడ్డి,సిఐలు చంద్రబాబు, సురేష్ కుమార్, ఎస్సైలు ఎస్సైలు, ట్రాఫిక్ అధికారులు పాల్గొన్నారు.




# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

***భువనగిరి రూరల్ డిసెంబర్ 6 ప్రభాతవార్త :***

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పట్టణ కేంద్రంలోని వినాయక చౌరస్తా లో గల అంబేద్కర్ విగ్రహానికి దిన్ దయాళ్ జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి,బీజేపీ నాయకులు నల్లమాస వెంకటేశ్వర్లు,పుల్ల శివశంకర్,మేడి కోటేష్, దిన్ దయాళ్ జీ ఫౌండేషన్ అధ్యక్షులు ఉడుత భాస్కర్, ఈదులకంటి కరుణాకర్,నరాల రాజు,పల్లెపాటి వేణు, ప్రధాన కార్యదర్శి గాయపాక పృథ్వీ రాజ్ , సభ్యులు ఏడుగాని సంతోష్,యాట వెంకటేష్,ఎరుపుల శివ,తుమ్మల నగేష్,ఎడవెల్లి నాగరాజు,బురుగు మణి గౌడ్ తదితరులు పాల్గొన్నారు .





# కోట్లాది గుడిసెల్లో నిరంతరం వెలిగే జ్ఞాన దీపం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్

***భువనగిరి రూరల్ డిసెంబర్ 6 ప్రభాతవార్త :***

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో శుక్రవారం భరత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన, పీడిత ప్రజల జీవితాలను మార్చడానికి తన కుటుంబాన్ని, ఆరోగ్య సమస్యలను లెక్కచేయకుండా కృషి చేసిన మహనీయుడు, లొంగని ఆత్మగౌరవ పోరాటం, తాకట్టు పడని తిరుగుబాటు అనితర సాధ్యమైన మహోత్తర త్యాగం, కోట్లాది గుడిసెల్లో నిరంతరం వెలిగే జ్ఞాన దీపం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు, ఈ కార్యక్రమంలో గంజి సందీప్, పండుగ కిరణ్, ఎస్.కె యాకూబ్, ఎస్.కె హైమద్, ఉడుత రాజు, ఎడ్ల వెంకటేష్, పల్లెపాటి హరిశంకర్, పల్లెపాటి స్వామి, పల్లెపాటి బాలరాజ్, రాంపల్లి సుధాకర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి: ఎమ్మెల్యే సామేలు

***అడ్డగూడూరు, డిసెంబర్ 06 ప్రభాత వార్త:***

భారత రాజ్యాంగ నిర్మాత, సంఘ సంస్కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే మందుల



సామేలు అన్నారు. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి మాట్లాడారు. మండలంలోని చౌల్లరామారంలో గ్రామ చెందిన యువకుడు కమ్మంపాటి కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ నిరజన్ రెడ్డి, వైస్ చైర్మన్ చంద్రయ్య, చిరంజీవి, విద్యసాగర్, జోజి, పాండు దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల బాటలో ప్రతి ఒక్కరు నడవాలి

**-ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ**

**-ప్రపంచం గర్వించదగ్గ మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్**

**-భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

***భూధాన్ పోచంపల్లి ప్రభాత వార్త:***

మున్సిపల్ కేంద్రంలోని ముక్తాపూర్ లో మహనీయులు జ్యోతి బాపులే, బీహార్ అంబేద్కర్ కొంగరి భాస్కర్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ మరియు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ



రాజ్యాంగ నిర్మాతలుగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయులు జ్యోతిబాపూలే డాక్టర్ భీమ్ రామ్ అంబేద్కర్ వ్యతిరేకిస్తూ దళితులు మహిళలు కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధులు అంబేద్కర్ వారి యొక్క విగ్రహాలను ప్రతిష్టాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందని వారు కొనియాడారు, ఈ కార్యక్రమంలో గాయకుడు ఏపూరి సోమన్న, దారెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి, కొంగరి కృష్ణ, మునుకుంట్ల బాల్ చంద్రం, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావు, తడక వెంకటేశ్వర్లు, పాక మల్లేష్ యాదవ్, కొండమడుగు రాజు, విగ్రహ ప్రతిష్టాపన కమిటీ చైర్మన్ కొండమడుగు ఎల్ల స్వామి, కోమ్ము లక్ష్మణ్, కుక్క కుమార్, కుక్క దానయ్య, యాకరి నర్సింహరావు, మీసాల శీను, ధనంజయ, పాముకుంట్ల బసవయ్య, పెద్దల శీను, కుక్క స్వామి, చెరుకు వెంకటేష్, ఎడ్ల లింగస్వామి, కొండమడుగు స్వామి, మల్లేశం, శ్రీకాంత్ ,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ ప్రాజెక్టులన్నింటిని త్వరలో పూర్తి చేస్తాం

## ఉమ్మడి నల్లగొండ జిల్లాను సస్యశ్యామలంగా మారుస్తాం

## మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి

*ప్రభాతవార్త డిసెంబర్ 06 నార్కట్పల్లి*

ఈనెల 7న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా పర్యటన సందర్భంగా శుక్రవారం అయన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నాల ప్రభాకర్‌తో కలిసి నల్గొండ జిల్లా నార్కెట్పల్లి మండలం, బ్రాహ్మణ వెల్లేముల బాలెన్సింగ్ రిజర్వాయర్ ను సందర్శించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్న బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు పైలాన్ ను, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద నిర్వహించనున్న పూజా కార్యక్రమాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలల ప్రాజెక్టు అని ,ముఖ్యంగా కరువు ప్రాంతమైన బ్రాహ్మణ వెల్లెములకు ఉదయ సముద్రం ద్వారా లక్ష ఎకరాలకు సాగు నీరు అందించే బ్రాహ్మణవెల్లెముల ప్రాజెక్టు గొప్ప విషయమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శనివారం బ్రాహ్మణవెల్లెముల ప్రాజెక్టుకు ఉదయ సముద్రం నుండి బ్రాహ్మణ వెల్దములకు 0.3 టిఎంసి నీటిని విడుదల చేయనున్నారని తెలిపారు. బ్రాహ్మణ వెల్లేములకు సంబంధించి నిధులు, అనుమతులు, టెక్నికల్ శాంక్షన్ అన్నింటిని యుద్ధ ప్రాతిపదికన మంజూరు చేస్తామని, వారం రోజుల్లో 50 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకుగాను మిగిలిపోయిన 730 ఎకరాల భూసేకరణ కూడా పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సాగునీరు ఇస్తామని ,ఈ ప్రాంతంలో మొదటి విడుతన 50000 ఎకరాలకు సాగునీరు రావడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. తాము ఆధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని ప్రాజెక్టుల పూర్తికి కంకణం కట్టుకున్నామని, ప్రత్యేకించి నల్గొండ జిల్లా ను సస్యశ్యామలం చేసే ఎస్ఎల్ బీసీ టన్నెల్ పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఈ టర్మ్ లోనే ఎస్ఎల్ బీసీ టన్నెల్ పూర్తి చేస్తామని ,ఎస్ఎల్ బీసీ ద్వారా శ్రీశైలం డెడ్ స్టోరేజ్ నుండి కూడా నీరు తీసుకోవచ్చుని,ఎస్ ఎల్ బి సి ద్వారా 3 లక్షల ఎకరాలకు పైగా ఎకరాలకు సాగునీరు అందించవచ్చని, ఇటీవల ఎస్ ఎల్ బి సి టన్నెల్లు మిషన్ కు బేరింగ్ ను అమెరికా నుండి తెప్పిస్తున్నామని, ఎస్ ఎల్ బి సి టన్నెల్ పనులు రెండువైపులా యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఎస్ ఎల్ బి సి టన్నెల్ నిర్మాణం పూర్తయితే ఉదయ సముద్రానికి గ్రావిటీ ద్వారా సాగునీరు అందుతుందని ఆయన చెప్పారు. తమ హయాంలోనే ఉమ్మడి నల్గొండ జిల్లాలో మిగిలిపోయిన పెండింగ్ ప్రాజెక్టులు అన్నింటిని పూర్తిచేస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభమైన బ్రాహ్మణ వెళ్లెముల ప్రాజెక్టు గత ప్రభుత్వ కాలంలో అసలు పట్టించుకోలేదని, ఇప్పుడు కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రాజక్ట్ పూర్తి కావడం సంతోషంగా ఉందని ,పూర్తి ఎడారి ప్రాంతమైన బ్రాహ్మణ వెళ్లెముల చుట్టుపక్కల 1500 ఫీట్లలో బోర్లు వేసిన చుక్క నీరు పడలేదని, అలాంటిది ఇప్పుడు ప్రాజెక్టులోకి నీరు వస్తే చుట్టుపక్కల బోర్లు రీఛార్జ్ అయ్యి 2 పంటలు పండడానికి అవకాశం ఉందని, అలాంటి ప్రాజెక్టుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి బ్రాహ్మణ వెళ్లెముల ప్రాజెక్టుకు పూర్తి సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ ప్రాజెక్టులోకి నీరు రావడం వల్ల చుట్టుపక్కల భూముల ధరలు పెరుగుతాయని ఆయన అన్నారు. అలాగే ఎస్ఎల్బీసీ టన్నెల్ నిర్మాణం సైతం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు తన వంతు కృషి చేస్తున్నామని, దీంతో నల్గొండ జిల్లా మొత్తం సస్యశ్యామలం అయ్యేందుకు ఆస్కారం ఉందని అన్నారు. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ,జిల్లా ప్రాజెక్టుల సీఈ అజయ్ కుమార్, సిఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డిఓ అశోక్ రెడ్డి తదితరులు ఎమ్మార్వో వెంకటేశ్వరరావు ఆరి తరుణ్ ఎంపీడీవో ఉమేష్ ఉన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వడ్డె భూపాల్ రెడ్డి, బండా సాగర్ రెడ్డి,జేరిపోతుల భరత్, పాశం శ్రీనివాస్ రెడ్డి,పబ్బత రెడ్డి వెంకట్ రెడ్డి,సటు సత్తయ్య,వడ్డేగోని నరసింహ, ఐత రాజు యాదయ్య, పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు





# గ్రూప్ 2 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాటు చేయాలి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి డిసెంబర్ 6 ప్రభాతవార్త :*

టీజీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు,రెవెన్యూ అదనపు



కలెక్టర్ వీరా రెడ్డి లు అధికారులకు సూచించారు.శుక్రవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలో టిజీపీఎస్సీ గ్రూప్2 పరీక్ష నిర్వహణపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసజవుగా,ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారుల కూడా సూచనలు చేశారు. పోలీస్, మెడికల్ అండ్ హెల్త్, ఆర్టీసీ, ట్రెజరీ, విద్యా సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, ఏసిపి రవికిరణ్ రెడ్డి, జిల్లా ట్రాన్స్ పోర్టు అధికారి సాయి కృష్ణ,రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ బాలాజీ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి,డిసెంబర్ 6, ప్రభాతవార్త :*

యోగా తో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.శుక్రవారం, ప్రజాపాలన ప్రజా విజయోత్స వాలలో భాగంగా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, తో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి యోగా కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దైనందిన జీవితంలో యోగ చాలా ముఖ్యమైందని తెలిపారు.జీవితంలో సాధించాలంటే మొదట ఆరోగ్యంగా ఉండాలన్నారు. యోగా వల్ల మానసిక పరిపక్వతతో పాటు శారీరక ఆరోగ్యం సిద్ధిస్తుందని పేర్కొన్నారు. ఈ యోగా అనేది ఒక్క రోజుకే పరిమితం కాదని, సంపూర్ణ ఆరోగ్యానికి ప్రతి ఒక్కరూ నిత్యం యోగా సాధన చేయాలని సూచించారు. విద్యార్థి దశ నుండే విద్యార్థులకు యోగ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పాఠ్యాంశాలలో కూడా యోగ యొక్క ప్రాముఖ్యత గురించి పొందుపరచాలన్నారు. యోగా వలన మెదడుకు ఆక్సిజన్ సంపూర్ణంగా అందుతుందన్నారు. ఉద్యోగంలో పని ఒత్తిడి తగ్గించుకోవాలంటే యోగా వలన ఒత్తిడిని తగ్గించుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో శోభారాణి, జిల్లా రెవిన్యూ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా యూత్ వెల్ఫేర్ అధికారి ధనంజేయ, యోగ మాస్టర్ శివ తదితరులు పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి పర్యటన కు పటిష్ఠ భద్రత

ముఖ్యమంత్రి పర్యటన కు పటిష్ఠ భద్రత

ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

నల్గొండ టౌన్ నవంబర్ 6 ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్స వ కార్యక్రమం సందర్భంగా నార్కట్పల్లి మండలం బ్రమ్మణవెళ్ళంలా ప్రాజెక్ట్, మెడికల్ కళాశాల ప్రారంభ కార్యక్రమం, హెలిప్యాడ్, సభా ప్రాంగణం,దామరచర్ల థర్మల్ విద్యుత్ పరిశీలించి ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవా ర్ తెలిపారు. సి.యం పర్యటనలో భాగంగా బందోబస్తుగా ఐ.జి,డి.ఐ.జి, ఐదుగురు ఎస్పీలు,10 మంది అడిషనల్ ఎస్పీలు,25 మంది డీఎస్పీలు,75 మంది సిఐలు 170 మంది యస్.ఐలు సిబ్బంది 2500 మందితో పటిష్ట బందోబస్తు, భద్రతా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.మెడికల్ కళాశాల ప్రారంభ అనంతరం పబ్లిక్ మీటింగ్ కి వచ్చే ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ మార్గదర్శకాలు, పార్కింగ్ స్థలాలు, విఐపి లు వచ్చే మార్గాలు, ప్రవేశ మార్గాలు,ప్రధాన రహదారులు, పార్కింగ్ ప్రత్యేక ప్రాంతాలు గుర్తింపు అనుగుణంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.అనంతరం బందోబస్తుకు వచ్చిన సిబ్బందికి పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశలలో అప్రమత్తంగా ఉండి, విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని పక్కాగా విధులు నిర్వర్తించాలని ముఖ్యంగా పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని తెలిపారు. సభ పూర్తి అయ్యేవరకు పటిష్ఠ భద్రత కల్పించాలని ఆదేశించారు.





## సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు హర్షనీయం

*నేరేడుచర్ల డిసెంబర్ 6 (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్రా ప్రతికకు చిహ్నంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయడం హర్షనీయమని బహుజన సామాజిక కార్యకర్త తక్కెళ్ళ నాగార్జున శుక్రవారం అన్నారు,తెలంగాణఉద్యమకారులను గుర్తించి వారికి ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమన్నారుపదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఎప్పుడు తెలంగాణ తల్లి విగ్రహాల గురించి ఉద్యమకారుల గురించి పట్టించుకోలేదని ఆరోపించారు

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

*చింతలపాలెం ( ప్రభాత వార్త) డిసెంబర్ 6:*

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు శుక్రవారం మండలంలోని విద్య కేంద్రంలో , మండల విద్యాధికారి శ్రీనివాస్ కు వినతి అందించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా శాఖలో సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు కీలకంగా పని చేస్తున్నారని, వారిని రెగ్యులర్ చేయాలని , మినిమం పే స్కేలు అమలు చేయాలన్నారు. శుక్రవారం 6 వ తేదీ నుండి జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో సమ్మెను నిర్వహించాలని రాష్ట్ర మరియు జిల్లా కమిటీలు పిలుపునిచ్చాయని, కమిటీల పిలుపు మేరకు చింతలపాలెం మండల సమగ్ర శిక్ష(కేజీబీవీ)ఉద్యోగులందరూ కలిసి సమ్మె చేయాలని నిర్ణయం చుకున్నట్లు తెలిపారు..ఈ సమ్మెకు సమగ్ర శిక్ష ఉద్యోగులు మండల విద్యాధికారి శ్రీనివాస్ మద్దతు ఇవ్వాలని కోరారు..అనంతరం మండల విద్యా వనరుల కేంద్రం ముందు సమ్మెను కొనసాగించారు..కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా స్థాయి నాయకులు, దిలిశీలు,శిగి, లు, లీశీ కోఆర్డినేటర్స్ ,నిలిశీలు తదితరులు సమ్మెలో పాల్గొన్నారు...

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

*హుజూర్‌నగర్ రూరల్, డిసెంబర్6, (ప్రభాతవార్త):*

ేవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం మ ండలంలోని అమరవరం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు మామిళ్ళ శ్రీనివాస్ రెడ్డి ,షేక్ సైదాబీ ల ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఎన్‌ఓ శ్రీనివాస్ రెడ్డి, ఆప్ చైర్మన్ వజ్రమ్మ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కొప్పుల సైదిరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే గురు వులు విజ్ఞానాన్ని ప్రసాదించి తీర్చిదిద్దుతారని అన్నారు. దేశ భవిష్యత్తు, సామాజ నిర్మాణం ఉపాధ్యాయుల చేతిలోనే ఉందని పేర్కొన్నారు. పాఠశాలలో విద్యాభివృద్ధి తో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో శ్రీనివాస్ రెడ్డి ముందుండే వారన్నారు . రోటరీ క్లబ్ వారి సహకారంతో అమరవరం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సైకిళ్ళు, విద్యార్థుల కోసం ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయించారన్నారు . ఉపాధ్యాయుల కృషితోనే పిల్లలకు ఉజ్వలమైన భవిష్యత్తు ప్రసాదించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శానం గోవర్ధన్ ,జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు జహుర్ ఆలం, ఉపాధ్యాయులు బి విజయ్ కుమార్, కే పురుషోత్తం రావు, ఎం సోమశేఖర్ ,ఆర్ నాగరాజు, లింగయ్య , అనిత , విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రభుత్వ లోపాలను ఎత్తిచూపితే అక్రమ కేసులు

*మఠంపల్లి డిసెంబర్ 06 (ప్రభాతవార్త):*



ప్రభుత్వ లోపాలను ఎత్తిచూపితే అక్రమ కేసులు పెడుతున్నారని బి ఆర్ ఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గం సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా బి ఆర్ ఎస్ శ్రేణులను భయభ్రాంతులకు గురిచేస్తూ కాంగ్రెస్ నాయకులు ఆనందం పొందుతున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాల ప్రజలు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నారన్నారు టీఆర్ఎస్ మండల నాయకుడు మన్నెం శ్రీనివాస్ రెడ్డి పై అక్రమ కేసులు పెట్టి ఆనందాన్ని పొందుతున్నారని అక్రమ కేసులకు నాయకులు కార్యకర్తలు భయపడేది లేదని ఆయన అన్నారు పోలీసులు తమ డ్యూటీ తాము చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డ్యూటీ మీరు చేయవద్దని ఆయన అన్నారు గురువారం మండలంలోని భీమ్లా తండా లో పాచ నాయక్ హత్య ముమ్మటికి కాంగ్రెస్ పార్టీ హత్య అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కొప్పుల సైదిరెడ్డి జక్కుల నాగేశ్వరరావు కే ఎల్ ఎన్ రెడ్డి మన్నెం శ్రీనివాస్ రెడ్డి బానోతు జగన్ నాయక్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక అయిన దూది వెంకటాపురం విద్యార్థులు

*రాజాపేట డిసెంబర్ 6 ప్రభాతవార్త*



పాఠశాల 68వ, క్రీడా సమాఖ్య ఉమ్మడి నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో డిసెంబర్ 3వ తేదీన నిర్వహించిన సాఫ్ట్ బాల్ సెలక్షన్ లో దూది వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్ 17 బాలుర విభాగంలో ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి శుక్రవారం తెలిపారు. గంజి భాను తేజ 10వ తరగతి, వస్పరి ఉపేందర్ 10వ తరగతి లు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారన్నారు. ఈ పోటీలు నిజామాబాద్ జిల్లా ఆర్మూరులో డిసెంబర్ 7, 8 మరియు 9 తేదీలలో జరగనున్నాయని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మధు తెలిపారు.

## గణిత టాలెంట్ టెస్టు విజేతలకు బహుమతుల పంపిణీ.

*రాజపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త.*

రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో గణిత టాలెంట్ టెస్ట్ మండల స్థాయి పోటీలను నిర్వహించారు. పోటీలలో ప్రథమ శ్రావణి, సౌజన్య , ద్వితీయ బహుమతి సాయి ప్రీతం , తృతీయ స్థానంలో అక్షయ నిలిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ చందా రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు గణితంలో బాగా రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు పొందగలరని ఆకాంక్షించారు. విజేతలకు కే . అమరేందర్ రెడ్డి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం సట్టు జయంత , మండల గణిత కన్వీనర్ పి.రాంప్రసాద్, పరమేష్, గణేష్ , ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసి అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్

*తుర్కపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామానికి చెందిన గుడ్ల ప్రశాంత్ సంధ్యల వివాహానికి ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో రుస్తాపూర్ మాజీ సర్పంచులు మారగోని శ్రీరామ్, మూర్తి వంగరి లావణ్య నారాయణ, ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శీను, ఎంపీటీసీ మోహన్ బాబు, నాయకులు మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన..ఎమ్మెల్యే.

*ఆలేరు డిసెంబర్ 6 ప్రభాతవార్త*



ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీపాల్ రెడ్డి కుమార్తె వివాహం స్థానిక ఇమ్మిడి నరసింహారెడ్డి గార్డెన్ లో శుక్రవారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు,శ్రీనివాస్ రెడ్డి, జైన్, సాగర్ రెడ్డి, ఎండీ బాబా పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 6 ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిజెఏ) జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని టిజెఏ ప్రెస్‌క్లబ్ నందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి బి.ఆర్.అంబేద్కర్ 98వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో రాజ్యాంగబద్ధ పాలనకు కారకుడిగా, సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా రా జ్యాంగాన్ని మనకు అందించిన గొప్ప న్యాయశాస్త్రవేత్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అన్నారు. ప్రతి ఏడాది డిసెంబర్ 6న మహా పరినిర్వాణ్ దివస్ ఆయన చనిపోయిన రోజును జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ నాయకులు షేక్ నవాబ ్జానీ, బయ్యారపు రవీందర్, నందిగామ నాగేందర్, కొత్తపల్లి మధు,కొల్లోజు నాగేంద్రచారి, కొత్తపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాగారం యాదమ్మ కుటుంబానికి మంత్రాల సుమన్ సాయం.

*రాజాపేట డిసెంబర్ 6 ప్రభాతవార్త.*

రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో ఇటీవల మరణించిన నాగారం యాదమ్మ కుటుంబానికి శుక్రవారం సహాయం గా 50 కిలోల బియ్యం మంత్రాల సుమన్ అందజేశారు. ఈ కార్యక్రమం లో గడ్డమిది మహేష్, చిగుర్ల గణేష్, పీర్లపల్లి బాలరాజు, నాగారం బలరాం, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచినప్పుడే ఆశయ సాధన

*రాజాపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త*

భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి ని శుక్రవారం రాజాపేట అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కూతురు లింగంఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు ఈకార్య క్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయాలని అధ్యక్షులు కూతురు లింగం కోరారు, రెండు నిమిషాలు మౌనం పాటించి బాబాసాహెబ్ అంబేద్కర్ కి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కూతురు లింగం, ఉపాధ్యక్షులు కొత్త కనకయ్య మాజీ అధ్యక్షులు చింతలకోటయ్య చింతల దాసు మాజీ ఎంపీటీసీ ఎర్ర గోకుల కృష్ణ, అఖిలపక్ష నాయకులు ఎర్ర గోకుల జశ్వంత్, గౌటి లక్ష్మణ్, నెమల కేదారి సభ్యులు చింతల కృష్ణ , గుజ్జం.పాండు,ఎర్ర గోకుల వినోద్, శ్రీరాముల ప్రశాంత్, కొత్త సదానందం ,చింతల సత్యం ,గొల్లపల్లి శీను, గౌడ నాగరాజు, దప్పు రాజు తదితరులు పాల్గొన్నారు

## చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన లోక పాండు.

*రాజాపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త*

తన చిన్ననాటి, కలిసి చదువుకున్న టెన్త్ క్లాస్ స్నేహితుడు పులగం శివాజీ కుమారుడు మృతి చెందగా అకాల మరణానికి చింతిస్తూ ఆ కుటుంబాన్ని రఘునాథపురం గ్రామానికి చెందిన లోక పాండు శుక్రవారం ప్రగాఢ సంతాపం తెలిపి గురువారం ఆర్థిక సాయం చేశారు. ఆత్మను శాంతిని ప్రసాదించాలని కోరారు . కుటుంబానికి మనోధైర్యాన్ని నిండుగా ప్రసాదించాలని కోరుకుంటున్నానన్నారు . కుటుంబానికి లోక పాండు ఆర్థిక సహాయంగా .. 25000/ రూపాయలు అందజేశారు.

## బిఆర్ఎస్ యువజన అధ్యక్షునిపై రూరల్ సీఐ వ్యాఖ్యలు సబబుకాదు

*రాజాపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త*

రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువజన విభాగం మండల పార్టీ అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ పై యాదగిరిగుట్ట రూరల్ సీఐ కొండలరావు చేసిన అనుచిత వ్యాఖ్యలు సబబు కాదని రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ అన్నారు. రాజపేటలో గురువారం రాత్రి ఆయన మీడియాతో మాట్లాడారు. శివాలయం పూజారి ఎర్రగుంట లక్ష్మీనారాయణ స్థలం అక్రమ కబ్జా విషయంపై అఖిలపక్ష బృందం రఘునాథపురం పెద్దలు కలిసి పోలీస్ స్టేషన్ కు వెళ్లగా ఇన్చార్జి మైసయ్య తో మాట్లాడుతూ న్యాయం చేయమని కోరిన సమయంలో పోలీస్ స్టేషన్ కు వచ్చిన రూరల్ సీఐ కొండలరావు అకారణంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఈ విషయాన్ని ఆయన ఖండిస్తూ ఆలయ పూజారికి న్యాయం చేయాలని కోరారు. యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ మాట్లాడుతూ ఆలయ పూజారికి జరుగుతున్న అన్యాయంపై, పోలీస్ స్టేషన్లో ఆలస్యం చేస్తున్న విషయంలో గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు టిఆర్ఎస్ నాయకులు కలిసి పోలీస్ స్టేషన్కు వెళ్లి స్టేషన్ ఇన్చార్జి మైసయ్య తో మాట్లాడి న్యాయం చేయాలని కోరగా ఈ విషయంపై వచ్చిన రూరల్ సీఐ కొండలరావు తనను తీవ్ర పదజాలాలతో దూషించి బెదిరించాడని టార్గెట్ చేసే విధంగా మాట్లాడారని తనను తీవ్రంగా బాధపరిచేలా సీఐ కొండలరావు వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్ లో సిసి ఫుటేజ్ ఆధారంగా ఉన్నతాధికారులు స్పందించాలని ఆయన కోరారు. లేనిపక్షంలో న్యాయం జరిగే వరకు ఊరుకోబోమని పల్లె సంతోష్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండలం మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్రగోకుల జస్వంత్, జాల తాజా మాజీ సర్పంచి గుంటి మధుసూదన్ రెడ్డి, పోచయ్య కటకం స్వామి జిల్లా మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్ బూరుగు నర్సి రెడ్డి, ఉపేందర్, రాజపేట మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూడి వెంకట్ రామ్ రెడ్డి, కనకుంట్ల కొమరయ్య తదితరులు ఉన్నారు.